


www.aksharamtelugudaily.com

సుఖ

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం

## భూ భారతి




బుధవారం 21 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 61 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# గీత దాటొద్దు

**విధులకు కట్టుబడి ఉండండి.. క్రమశిక్షణ పాటించండి**
**సర్వీసు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోండి**
**బహిరంగ సభల్లో మితిమీరి జోక్యం చేసుకోవద్దు**
**అత్యుత్సాహం ప్రదర్శించి ప్రభుత్వ ప్రతిష్ఠను దిగజార్చొద్దు**
**అఖిలభారత సర్వీసు అధికారులకు ప్రభుత్వం హెచ్చరిక**
**ఇటీవల చోటుచేసుకున్న ఉదంతాల నేపథ్యంలో ఉత్తర్వులు**



**హైదరాబాద్, మే 20 (అక్షరం న్యూస్)**

అఖిల భారత సర్వీసు అధికారులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కొందరు.. పరిధి దాటి ప్రవరిస్తుండడం, హద్దులను మరిచి అత్యుత్సాహం ప్రదర్శిస్తుండడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. వారు తమ విధులకు కట్టుబడి ఉండాలని, సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా నడచుకోవాలని సూచించింది. బహిరంగ సభల్లో మితిమీరిన జోక్యం చేసుకోవద్దని, హుందాగా వ్యవహరించాలని హెచ్చరించింది. సమూహాలు, బహిరంగ సభల్లో పాల్గొనడంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని తెలిపింది. ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఉదంతాల నేపథ్యంలో సర్కారు ఈ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని అఖిలభారత అధికారులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు.. విధులకు కట్టుబడి, హద్దుల్లో ఉండాలని పేర్కొంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం రెండు వేర్వేరు అంతర్గత ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కొంతమంది అధికారులు బహిరంగ సభలు, ప్రజా సమూహాల్లో అనుచితంగా ప్రవర్తించిన ఉదంతాలు తమ దృష్టికి వచ్చాయని ప్రభుత్వం తెలిపింది. నిజానికి రాష్ట్రంలో అధికారులు మితిమీరి

### తుమ్మిడిహెట్టిపై ప్రతిపాదనలు

# సిద్ధం చేయండి

**148 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి చర్యలు**
**ఎస్ఎల్‌బీసీ తవ్వకం చేపట్టాలి: ఉత్తమ్**



**హైదరాబాద్, మే 20 (అక్షరం న్యూస్)**

ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా 148 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. పలు ప్రాజెక్టులపై ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌పైనా మంత్రి సమీక్షించారు.

# ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్

**జనాభా ఎక్కువున్న పట్టణాల్లోనూ ఏర్పాటుకు యోచన: భట్టి**

**హైదరాబాద్, మే 20 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాష్ట్రంలో జనాభా ఎక్కువగా ఉన్న పట్టణాల్లోనూ దీనిని అమలు చేయాలనే ఆలోచన ఉన్నట్టు తెలిపారు. ఈ వ్యవస్థలో భూమి లోపల చాంబర్లు నిర్మించి, విద్యుత్ పరికరాలు, ఇన్సులేటెడ్ తీగలను ఏర్పాటు చేసి.. విద్యుత్ సరఫరా చేస్తారు. ఇప్పటికే బెంగళూరులోని పలు ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ విద్యుత్ సరఫరా విధానం అమల్లో ఉంది. ఈ నేపథ్యంలో



# న్యాయ వ్యవస్థలో తిమింగలాలు

**జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్‌కు ఎన్నాళ్లు?**
**నేర న్యాయవ్యవస్థ సామాన్యులకేనా?**
**అంతర్గత విచారణలో పారదర్శకత ఏదీ?**
**నివేదికను బయట పెట్టాలి**
**ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్**

న్యూఢిల్లీ, మే 20:

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ మరోసారి న్యాయవ్యవస్థ మీద విరుచుకుపడ్డారు. అధికార నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు దాచారని ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ మీద ఎందుకు ఇంతవరకు పోలీస్ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ప్రశ్నించారు. ముగ్గురు న్యాయమూర్తులతో జరిపించిన విచారణకు ఎలాంటి చట్టబద్ధతా లేదని వ్యాఖ్యానించారు. దేశంలోని ప్రతి ఒక్కరూ ఈ కేసులో ఎలాంటి చర్యలూ లేకుండా మూసేస్తారని భావిస్తున్నారని చెప్పారు. సోమవారం రాత్రి ఆయన ఢిల్లీలో ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడారు. “మన ముందు ఒక చేదు నిజం నిలబడింది. ఢిల్లీలోని ఒక న్యాయమూర్తి అధికార నివాసంలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మార్చిలో జరిగితే ఇంతవరకు ఎఫ్ఐఆర్ లేదు. దీన్ని కూడా కాలక్రమంలో మరచిపోవాల్సి వస్తుందని జనం అనుకుంటున్నారు.



# లారీని ఢీకొన్న బస్సు నలుగురు దుర్మరణం




వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం అర్ధరాత్రి రంగాపూర్ వద్ద ఆగిఉన్న లారీని టూరిస్టు బస్సు ఢీకొట్టింది. దీంతో నలుగురు అక్కడికక్కడే మరణించారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను పరిగి దవాఖానకు తరలించారు. ప్రథమచికిత్స అనంతరం వారికి మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ జిల్లా దవాఖానకు తరలించారు. పలువురిని హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. బాధితులంతా సోమవారం రాత్రి పరిగిలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై తిరిగి వెళ్తున్నారు. ఈ క్రమంలో రంగాపూర్ వద్ద ఆగిఉన్న లారీని బస్సు ఢీకొట్టింది. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారని పోలీసులు తెలిపారు. మృతులను హేమలత, బాలమణి, మల్లేశ్, సందీప్‌గా గుర్తించామన్నారు. వీరంతా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం చందనవల్లి గ్రామానికి చెందిన వారని వెల్లడించారు. పలువురికి కాళ్లు, చేతులు విరిగినట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

### కేసీఆర్‌కు కాళేశ్వరం

# కమిషన్ నోటీసులు




**హైదరాబాద్, మే 20 (అక్షరం న్యూస్)**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కుకాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరం అవినీతి వ్యవహారంలో కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 5 లోపు కమిషన్ ఎదుట హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు ఈటల రాజేందర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందజేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారంలో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలల పాటు (జూలై 31) వరకు పొడిగించింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు బహిరంగంగా విచారించింది కమిషన్. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ ఎంక్వైరీ చేసింది. ఈ ఏడాది పాటు సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను

# గీత దాటొద్దు

ప్రవర్తిస్తున్న సంఘటనలు గత కొంతకాలంగా ఉంటున్నాయి. ఓ ఐఏఎస్ అధికారి.. సీఎం రేవంత్‌రెడ్డి కాళ్లకు మొక్కే ప్రయత్నం చేశారు. మరో ఐఏఎస్ అధికారి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఓ శాఖ విభాగాధిపతి (హెచ్‌వోడీ)గా పనిచేసిన అధికారి.. ఓ పార్టీకి అనుకూలంగా పని చేశారు. ఎన్నికల్లో పోటీకి టికెట్ సాధించే క్రమంలో ఆయన ఆ పార్టీకి వంత పాడారు. ఇలాంటి ఉదంతాలు ఐఏఎసలు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని, వారి సేవలను ప్రశ్నార్థకం చేస్తాయని ప్రభుత్వం తెలిపింది. ప్రజల్లో విశ్వాసం కోల్పోయేలా చేయడమే కాకుండా... అధికారుల సేవల సామర్థ్యాన్ని కూడా తక్కువ చేస్తాయని పేర్కొంది.

విధులకు బద్ధులై ఉండాలి..

అఖిల భారత సర్వీసు ప్రవర్తనా నియమావళి–1968'లోని రూల్ 3(1) ప్రకారం అఖిల భారత అధికారి పూర్తి వినయ విధేయలతో ఉండాలని, విధులకు బద్ధుడై ఉండాలని, ఎలాంటి బహిరంగ సభల్లో పాల్గొనకూడదని ప్రభుత్వం తెలిపింది. వృత్తిపరమైన ఉన్నత విలువలను పాటించాలని, ప్రజలతో మాట్లాడే సందర్భాల్లో, వృత్తిలో భాగంగా పూర్తి మర్యాద పాటించాలని ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని పేర్కొంది. అధికారులు, ఉద్యోగుల మితిమీరిన ప్రవర్తన వల్ల తప్పుడు ప్రచారం జరుగుతుందని, ఇది ఉద్యోగులకు వ్యక్తిగతంగా నష్టం చేయడమే కాకుండా ప్రభుత్వ ప్రతిష్ఠను కూడా దిగజారుస్తుందని తెలిపింది. 'తెలంగాణ సివిల్ సర్వీసెస్(కాండక్ట్) రూల్స్–1964'లోని రూల్ 3 ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగులు క్రమశిక్షణ, నిష్పాక్షికత, సమగ్రతను పాటించాలని గుర్తు చేసింది. ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా ఏ ఒక్క ఉద్యోగీ ప్రవర్తించకూడదని, అసభ్య పదజాలాన్ని వాడరాదని హెచ్చరించింది. ఎలాంటి అపసవ్య పద్ధతులను అనుసరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ మేరకు అన్ని శాఖల విభాగాధిపతులు ఈ విషయాన్ని తమ అధికారులు, ఉద్యోగులకు తెలియజేయాలని సూచించింది.

అప్పట్లో నాటి సీఎంకు... ఇప్పుడు నేటి సీఎంకు

ఓ ఐఏఎస్ అధికారి మితిమీరిన ప్రవర్తన ప్రతిసారీ చర్చనీయాంశంగా మారుతోంది. ముఖ్యంగా ఐఏఎస్ సర్కిల్‌ను ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెడుతోంది. ఆయన ఏమి ఆశించి ఇలాంటి చర్యలకు దిగుతున్నారోనంటూ మిగతా ఐఏఎసలు అసహనానికి గురవుతున్నారు. బీఆర్ఎస్ పరిపాలనలో ఆ అధికారి.. అప్పటి సీఎం కేసీఆర్ కాళ్లకు మొక్కబోయారు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి కాళ్లకూ మొక్కే ప్రయత్నం చేశారు. దీంతో.. ఎవరు అధికారంలో ఉంటే ఆ సీఎం కాళ్లకు మొక్కడం ఒక తంతుగా ఆయన మార్చుకున్నారని ఐఏఎస్ అధికారుల్లో చర్చ జరుగుతోంది. అఖిలభారత సర్వీసు అధికారిగా హుందాగా ఉండాలని, రాజకీయ నాయకుల కాళ్లకు మొక్కడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక.. ప్రభుత్వం మారగానే సోషల్ మీడియా వేదికగా కొత్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్న మరో ఐఏఎస్ అధికారి తీరునూ ఇతర అధికారులు తప్పుబడుతున్నారు. సర్వీసు పరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా.. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు దిగకూడదని వారు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇలాంటి అధికారుల వల్లే ప్రభుత్వం కఠిన హెచ్చరికలు జారీ చేయాల్సి వచ్చిందని తెలుస్తోంది.

# న్యాయ వ్యవస్థలో తిమింగలాలు

%ఇతర పౌరుల విషయంలో జరిగినట్లుగా నేర న్యాయ వ్యవస్థ న్యాయమూర్తుల విషయంలో ఎందుకు పని చేయడం లేదు? ఆ డబ్బులు ఎవరివి? ఎక్కడి నుంచి వచ్చాయి? లాంటి వివరాల కోసం జనం ఎదురు చూస్తున్నారు" అన్నారు. న్యాయ వ్యవస్థ కలుషితం అయ్యిందని, వర్మ కన్నా పెద్ద తిమింగలాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు.

సుప్రీకోర్టు ఇప్పటివరకు సరిగానే వ్యవహరించిందని, ముగ్గురు న్యాయమూర్తుల కమిటీని వేయడం ద్వారా మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా న్యాయవ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడారని చెప్పారు. జస్టిస్ గవాయ్ జస్టిస్ ఖన్నా బాటలో నడవవాలని, నివేదికను బహిర్గతం చేయాలని సూచించారు. న్యాయమూర్తుల మీద ఆరోపణలు వచ్చినపుడు అంతర్గత విచారణ జరిపే సంప్రదాయానికి జస్టిస్ వెంకటస్వామి కేసులో 1991 నాటి సుప్రీంకోర్టు తీర్పు అవకాశం ఇచ్చిందని ధన్‌ఖడ్ చెప్పారు. ఆ తీర్పును పునస్సమీక్షించాలని డిమాండ్ చేశారు. నాటి తీర్పుతో న్యాయవ్యవస్థలో జవాబుదారీతనానికి, పారదర్శకతకు పాతర వేసినట్లు అయ్యిందని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని దేవెగౌడతో సమావేశమైన ధన్‌ఖడ్ రైతులకు ఇచ్చే అన్ని రకాల సబ్సిడీలు నగదు రూపంలో బ్యాంకు ఖాతాల్లో వేయాలని అభిప్రాయపడ్డారు. ఇతర ఏ రకాలుగా ఇచ్చినా కొంత లంచాలకు పోతుందని వ్యాఖ్యానించారు.

# కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది.

ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. జూన్ 5లోపు వీళ్లు కమిషన్ ముందు హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ నోటీసుల్లో పేర్కొన్నారు. జూన్ 5 లోపు వాళ్లు ఎంచుకున్న తేదీ అయినా లేదా కమిషన్ నిర్ణయించిన తేదీల్లో విచారణ హాజరుకావాల్సిందిగా నోటీసులు తెలియజేశారు. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

# ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్

భట్టి మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బెంగళూరులో పర్యటించారు. అక్కడి అండర్ గ్రౌండ్ విద్యుత్ సరఫరా తీరును పరిశీలించారు. కర్ణాటక విద్యుత్ సరఫరా కార్పొరేషన్, బెంగళూరు ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్ (బీఈఎస్‌సీఓఎం) అధికారులు, ఇంజనీర్లతో సమావేశమయ్యారు. అండర్ గ్రౌండ్ విద్యుత్ సరఫరా ప్రాజెక్టుకు బ్యాంకు రుణాలు, సాంకేతిక సమస్యలు, నష్టాలు, లాభాలు, ప్రమాదాలు తదితర వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోని పట్టణ గ్రిడ్ ఆధునికీకరణలో భాగంగా అండర్‌గ్రౌండ్ విద్యుత్ సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేస్తామని భట్టి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి




**ఎలిగేడు, మే 20 :**
గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పెద్దల చట్టంగా పని చేసిందని.. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక భూ భారతీ ద్వారా పేదల చట్టం తెచ్చి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పైలట్ ప్రాజెక్టులో భాగంగా భూ భారతి చట్టం– 2025పై నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు మంత్రి పొంగులేటి రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%ొ% గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేశారన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామన్నారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండేలా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందన్నారు గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి మూడేళ్లు గడిచినా రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయన్నారు. పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని జూన్ 2 నాటికి నియమిస్తామని తెలిపారు. భూ సరిహద్దులతోపాటు– భూమి కొలతలు పూర్తిగా ఉండేలా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామన్నారు.

ఐటీ– పరిశ్రమలు శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ%ొ% గతంలో సాగు నీరు కోసం రైతులు పడే ఇబ్బందులకు ప్రతి రోజూ ముందు ఉండి పోరాటం చేసిన నాయకులు నేడు ప్రజాప్రతినిధిగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఎస్సారెస్పీ డీ– 83, డీ– 86 కాల్వల కింద పూర్తి స్థాయి చివరి ఆయకట్టు– వరకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారన్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులు –టె–ండర్లు పూర్తవుతున్నాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చెస్తున్నామన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 57 వేల ఖాళీలను సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం భర్తి చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ సమస్యలు శాశ్వత పరిష్కారం చేసే దిశగా అంబేద్కర్ జయంతి నాడు ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ప్రారంభించిందని, ఈ చట్టంపై సందేహాల నివృత్తి కోసం మండల కేంద్రాలలో అవగాహన సమావేశాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఎలిగేడు మండలాన్ని పైలట్‌గా ఎంపిక చేసి రెవెన్యూ సరస్సు నిర్వహిస్తున్నామని, తహసిల్దార్ నేతృత్వంలో 2 బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలలో భూ సమస్యలపై ఇప్పటి వరకు 11 గ్రామాలలో దాదాపు 1000 దరఖాస్తులు స్వీకరించి 132 దరఖాస్తులు పరిష్కరించామన్నారు.

ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ%ొ% గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు పేరుతో రైతులకు చాలా నష్టం జరిగిందని, నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సరానికి దాదాపు కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ%ొ% మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నారని తెలిపారు. రామగుండం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు– చేయాలని, నగరానికి అదనంగా మరో తహసిల్దార్ కార్యాలయం మంజూరు చేయాలని, అంతర్గాం కాందిశీకులు సమస్య పరిష్కారం చేయాలని, జెన్కో సింగరేణి తరపున గతంలో 18 వేల పట్టాలు పంపిణీ చేశామని , మరో 17 వేల పట్టాలు పండింగ్ లో ఉన్నాయని , వీటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన 150 మంది లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.

ఈకార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్, పబ్లిక్ రిలేషన్స్ హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ– చైర్మన్ స్వరూప, అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, తహసిల్దార్ బషీరుద్దీన్, మార్కెట్ చైర్మన్‌లు సంజీవ్, తిరుపతి రెడ్డి, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తుమ్మిడిహెట్టిపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి

ఇన్‌లెట్(దోమలపెంట–శ్రీశైలం) వైపు నుంచి వెంటనే డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ (డీబీఎం) విధానంలో తవ్వకాలు చేపట్టాలని ఆదేశించారు. ఔట్‌లెట్ (మన్నెవారిపల్లి–అచ్చంపేట) వైపు టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం)కు బేరింగ్‌ను సత్వరం అమర్చి టన్నెలింగ్ చేయాలన్నారు. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) నివేదిక ప్రకారం పరీక్షలు, ఇతర మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బిల్లులు విడుదల చేయాలని నిర్మాణ సంస్థలు కోరుతున్నాయని అధికారులు నివేదించగా పెండింగ్ బిల్లులు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. సమ్మక్కసాగర్ బ్యారేజీకి ఛత్తీసగఢ్ నుంచి నిరభ్యంతర పత్రం తెచ్చుకోవడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జలాశయాల్లో పూడికతీత కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నల్లగొండ జిల్లాలోని ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపల్లి కాలువ, బునియాదిగాని కాలువ పనులను సత్వరం చేపట్టాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. సమీక్షలో గుత్తా కూడా పాల్గొన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందని, ఉత్తమ్ నిరంతరం అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని గుత్తా గుర్తు చేశారు.

## మూడేళ్లలో ఎస్ఎల్‌బీసీ పనుల
# పూర్తి చేస్తాం



**, నల్గొండ, మే 20 :**
రానున్నమూడేళ్లలో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు పూర్తి చేసిన జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి .ఎడవెల్లి గ్రామ చెరువు కు సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా రైతాంగం ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు, రిజర్వాయర్లను పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా జి .యడవల్లి చెరువు తూము ,ఇతర పనుల మరమ్మతుకు గాను కోటి రూపాయలను డి ఎం ఎఫ్ టి ద్వారా మంజూరు చేయడమే కాకుండా, బుధవారం నుండి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ాలుగువేల కోట్ల రూపాయల వ్యయంతో ఎస్ఎల్ బిసీ సొరంగం పనులు చేపట్టడం జరిగిందని , అయితే అటువైపునుండి సొరంగం కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయినప్పటికీ తిరిగి పనులను ప్రారంభించి మూడు ఏళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని చెప్పారు.

ఎడ్లవల్లిలో 80 మందికి ఇందిరమ్మ ఇళ్లు

ఎడవల్లి గ్రామంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో 80 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. దీనితొపాటు, 5 కోట్ల రూపాయలతో బీటి రోడ్లు, 30 లక్షల తో డ్రైనేజీ మంజూరు చేశామని తెలిపారు. ఎడవల్లి చెరువు మరమ్మతు పనులను నాణ్యతగా చేపట్టాలని, నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కనగల్ ఆస్పత్రిలో గ్లూకోమా కంటి పరీక్షలకు అధునాతన యంత్రం ఏర్పాటు చేశామని తెలిపారు.

జిల్లా ఆస్పత్రి మాదిరిగా కనగల్ ఆసుపత్రిని తీర్చిదిద్దడం జరిగిందని వెల్లడించారు. కనగల్ మండల మహిళా సమాఖ్య సభ్యులకు అయిటి పాములలో లాగే సోలార్ విద్యుత్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు . ఏవైనా సమస్యలు ఉంటే మండల ప్రజలు తన దృష్టికి తీసుకు రావాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ పద్మ, ఇంజనీరింగ్ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పిఎఫ్ లెక్కలు, పుస్తకాలు, చిట్టిలను వెంటనే ఇవ్వాలి

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సీఎం పిఎఫ్ లెక్కలు పుస్తకాలు చిట్టీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని. సీ ఏం పి ఎఫ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికులు నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఐఎఫ్టియు కార్యాలయం నుంచి బస్టాండ్ వద్ద ఉన్న సీఎం పీఎం ఆఫీస్ వరకు నినాదాలు చేస్తూ ఊరేగింపు చేశారు. సీఎం పి ఎఫ్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

ఈ ధర్నాని ఉద్దేశించి ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడుతూ....... సింగరేణిలో వివిధ డివిజన్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సుమారు మూడున్నర సంవత్సరాలుగా వారి యొక్క సీఎం పిఎఫ్ పూర్తి లెక్కలు లేవని ఎంత జమ అయినాయో వివరాలు నేటికీ పుస్తకాల రూపేన గాని చిట్టీలు రూపన గాని ఇవ్వలేదన్నారు దీనివల్ల కార్మికులు ఆందోళనకు గురవుతున్నారని కొంతమంది కార్మికులు పని నుండి దిగిపోయిన వాళ్లకు సంబంధించి చనిపోయిన కార్మికులకు సంబంధించిన కటింగ్స్ కాబడిన డబ్బులు దరఖాస్తు చేసుకున్న వారికి నేటికి ఇవ్వలేదన్నారు. కొంతమంది కార్మికులు లోన్ పెట్టుకున్న వారికి కూడా లోన్ ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం సీఎం పిఎఫ్ అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు తగిన విధంగా సీ ఎం పీ ఎఫ్ పూర్తి వివరాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పై విషయాలన్నీ పూర్తిస్థాయిలో పరిశీలన చేయాలని వెంటనే కార్మికులకు లెక్కలు తేల్చి వారికి పుస్తకాలు రూపంలో లేదా చిట్టి ల రూపంలో ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ఈ నరేష్ బి అశోక్, ఐ రాజేశం, ఈ రామకృష్ణ, జీ మల్లేశం, ఎడ్ల రవికుమార్,డి బుచ్చమ్మ, కే రాజేశ్వరి, ఇరుగురాళ్ల గట్టయ్య , విజయలక్ష్మి, ఎం ఓదెలు జి లింగయ్య, బి శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల సెక్రెటరీ నిర్వాకం పేద విద్యార్థులకు శాపం...

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు గురుకులాలలో ఇంటర్ సెక్షన్లకు మంగళం...**
**రాష్ట్రంలో 12ఎస్సీ గురుకులాలలో ఇంటర్ విద్యకు సమాధి...**
**ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ కోర్సులను పునరుద్ధరించకపోతే ఉద్యమిస్తాం ...**
**పిడిఎస్యూ తెలంగాణ రాష్ట్ర సహాయ**
**కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరంన్యూస్)

పేద విద్యార్థులకు ఉచిత వసతితో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గురుకుల విద్యావ్యవస్థను ఏర్పాటు చేసింది. గురుకుల విద్యాలయాల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. అటువంటి గురుకుల ఇంటర్ విద్యాలయాలను మూసివేస్తూ రాష్ట్ర గురుకుల సెక్రెటరీ తీసుకున్న నిర్ణయం పేద విద్యార్థులు ఇంటర్ విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందని పిడిఎస్యు తెలంగాణ
రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మండిపడ్డారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పిడిఎస్యూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ విద్యను కొనసాగించాలని కోరుతూ మంగళవారం ఎస్సీ గురుకుల జోనల్ ఆఫీస్ ఏఆర్సిఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా వెంకటేష్, లక్ష్మణ్ లు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ఉచిత వసతితో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గురుకుల విద్యావ్యవస్థను ఏర్పాటు చేసింది. ఈ గురుకులాల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే ఎస్సీ గురుకులాల్లో చదువుకుంటున్నారు. అలాంటి విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేయడం సమంజసం కాదన్నారు. ప్రస్తుత గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణీ తప్ప ఏ సెక్రెటరీ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. తక్షణమే గురుకుల సెక్రటరీ తొలగించాలని డిమాండ్ చేశారు.



ముగ్గురు మంత్రులున్నటువంటి ఉమ్మడి జిల్లాల్లో కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం కేంద్రంగా ఉన్నటువంటి ఇంటర్ గురుకులాలను తొలగించడం దారుణమని మంత్రులు నిద్రపోతున్నారా? అని మంత్రులను ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన ఇంటర్ విద్యలో 12 ఎస్సీ గురుకులాల్లో 8 బాలికలవే కావడం దుర్మార్గమైన చర్య అన్నారు. దళిత బాలికలను ఇంటర్ విద్యను దూరంచేసే దుశ్చర్యకు పాల్పడుతున్నా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దళిత ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఏం చేస్తున్నారని ప్రశ్నించారు..?
12 ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ విద్యను ఈ విద్యా సంవత్సరం నుంచి యధాతథంగా కొనసాగించకపోతే విద్యార్థి ప్రజా ఉద్యమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించి రాష్ట్ర గురుకుల సెక్రటరీ దుశ్చర్యలను ఎండగడతాం అన్నారు. ఎస్సీ గురు కులాల్లో ఈ నెల 20 వ తేదీతో అడ్మిషన్ల ఆన్లైన్ ప్రక్రియ ముగియనుండగా ఈ తేదీ ని మరో రెండు వారాలు పొడిగించి 12 ఎస్సీ గురుకులాల్లోనూ అడ్మిషన్ల ఆన్లైన్ ప్రక్రియ జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్సి జిల్లా నాయకులు యశ్వంత్, ప్రసాద్, పేరాల వెంకటేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలి






## సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరంన్యూస్)**

ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. బాధితులకు పరిహార పెంపుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువవికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టామన్నారు. పార్టీలకతీతంగా అర్హులకు పథకాల లబ్ది అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఎస్సి, ఎస్టీ కేసులపై వెంట వెంటనే విచారణ జరిపి, తగుచర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో చర్చించిన విషయాలపై తగుచర్యల నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పి, పరిష్కరించ వలసిన సమస్యలను తదుపరి సమావేశంలో లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిల్ రైట్స్ డే గురించి ప్రాథమికంగా సమావేశం జరిగే రెండు రోజుల ముందు అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు సమావేశానికి వచ్చే విధంగా చూడాలన్నారు. రికార్డుల ప్రకారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 735 నమోదవగా, 29 కేసులు ఎఫ్ఐఆర్, 101 కేసులు ఛార్జ్ షీట్, 562 కేసులు జడ్జిమెంట్, మిగతా కేసులు విచారణ స్థాయిలో ఉన్నాయన్నారు. 713 కేసులకు పరిహారం మంజూరు అయిందని అన్నారు. ఇందులో 247 ఎస్టీ బాధితులు, 532 ఎస్సి బాధితులు, మొత్తంగా 779 మంది బాధితులకు 11 కోట్ల 16 లక్షల 68 వేల రూపాయల పరిహారం మంజూరు అయినట్లు తెలిపారు. తదుపరి సమావేశం మూడు నెలలకు నిర్వహించి సభ్యులందరూ విధిగా హాజరు అయ్యే విధంగా చూడాలని అన్నారు.
సభ్యులు మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మళ్లింపు జరగకుండా చూడాలన్నారు. కార్పోరేట్ కళాశాల, పాఠశాలల్లో ప్రభుత్వం ద్వారా ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్యా పథకం పటిష్టంగా అమలుచేయాలని, కళాశాలలు, పాఠశాలలకు ఫీజు రిఅంబర్స్ మెంట్ సకాలంలో చెల్లించాలని అన్నారు. కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఆర్డీవోలు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, ఏసిపి లు ఎం. ఏ. రహమాన్, ఏ. రఘు, తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు గుంతేటి వీరభద్రయ్య, జె. దాస్ మహరాజ్, తూరుగంటి అంజయ్య, కీసర రాంబాబు, అన్నం శ్రీనివాసరావు, మనికంటి వెంకట్, కలెక్టరేట్ సూపరిండెంట్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయానికి జాతీయ గౌరవ యాత్ర....

**శాంతియుత దేశభక్తి కోసమే తిరంగా యాత్రలు...**
**ఒక్క జెండా కింద ఒక్కటై ముందుకు పోదాం...**
**భావోద్వేగాలకు లోనుకాక శాంతిని పాటిద్దాం..**
**భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్**
**డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి .**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 20( అక్షరంన్యూస్)

జాతీయ పతాకం కింద మనమందరం ఒక్కటే... భావోద్వేగాలకు కాదు, దేశ భద్రతకు మద్దతుగా నిలబడే సమయం ఇది" అని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలకు ప్రత్యేక సందేశమిస్తూ, దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగా ర్యాలీల పట్ల తన స్పందన తెలియజేశారు.
ఆపరేషన్ సింధూరి విజయోత్సవాల నేపథ్యంలో, దేశం నలుమూలలలో నిర్వహిస్తున్న తిరంగా యాత్రలు దేశభక్తికి నిదర్శనంగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. "ఇవీ కేవలం ఊరేగింపులు కాదు... మన దేశ గౌరవానికి జాతీయ పతాకానికి మనం అంకితమయ్యే తర్పణ యాత్రలు," అని విశ్లేషించారు.

దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల గౌరవార్థంగా నిర్వహిస్తున్న ఈ యాత్రలు, ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉన్నదని ఆయన వివరించారు. "తిరంగా కింద మనకు మత భేదం లేదు. భాషా పరమైన విచ్ఛిన్నత లేదు. ఒక్కటిగా మలచిన త్రివర్ణ పతాకం మనందరికీ సమానమే. అలాంటి పతాకాన్ని చాటే యాత్రలు మనసులను కలిపే వేదికలుగా మారాలి" అని పేర్కొన్నారు.



ఖమ్మంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో కొన్ని చిన్నపాటి సంఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో, వాటిని పెద్దదిగా చూస్తూ రాజకీయం చేయడం బాధాకరమని ఆయన విమర్శించారు. "ఇలాంటి కార్యక్రమాల్లో కొన్ని చిదురు సంఘటనలు సహజం. వాటిని బాధ్యతగా పరిశీలించాలి. తప్పులను సరిదిద్దుకోవాలి.

దేశం కోసం పని చేయడం అంటే పతాకాన్ని చేతబట్టి అరచడం కాదు. అదే సమయంలో చట్టాలను గౌరవించకపోవడం క్షమించదగినది కాదని పొంగులేటి స్పష్టం చేశారు. "చట్టాలు మనకు రక్ష. అవి భద్రతకు ఆధారం. శాంతిని భంగపరిచే ఎటువంటి చర్యలకైనా కఠిన చర్యలు తప్పవు. కానీ ప్రజలుగా మన బాధ్యత... ఉద్వేగాలకు లోనుకాకుండా, శాంతిని పరిరక్షించడమే," అని వివరించారు. "మన ఖమ్మం జిల్లా శాంతికి మార్గదర్శకంగా నిలవాలి. ఒక జిల్లాలోని ప్రజలు సామరస్యంగా పాల్గొంటే అది రాష్ట్రానికి ఉదాహరణ అవుతుంది. మన ప్రవర్తనతో ఒక శాంతియుత ఉద్యమానికి బీజం వేయవచ్చు అని పేర్కొన్నారు.

## రామగుండం నియోజకవర్గం లో మరో తాసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వినతి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు విజయరామనా రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూభారతి కార్యక్రమం లో పాల్గొన్న రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ తమ నియోజకవర్గానికి మరో తహసిల్దార్ కార్యాలయం కావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ కోరారు.

పెద్దపల్లి జిల్లా ఎలిగెడు మండలం ముప్పిరితోట గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హార్కల వేణుగోపాల్ రావు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ పాల్గొన్నారు.



# వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా...

**ప్రజా పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి ..**
**నిరుద్యోగులకు చక్కని అవకాశం ...**
**నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..**

**జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 20/ వైరా (అక్షరంన్యూస్)

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా.. తెలంగాణ ఉపముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క చొరవతో మరియు సింగరేణి కాలరీస్ సహకారంతో నిరుద్యోగులకు చక్కని అవకాశం 80 ప్రైవేట్ సంస్థల సహకారంతో 5000 ఉద్యోగావకాశాలు..
అర్హతలు:-
టెన్త్ పాస్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీ.టెక్, పీజీ, ఫార్మసీబి ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పేరు నమోదు చేసుకోండిబి మీ చెంతకు వచ్చినబి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండ
ప్రజా పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యం అని జిల్లా కాంగ్రెస్ నాయకులు, పెద్ద మునగాల మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనుతెలియజేశారు.
అడ్రస్: గవర్నమెంట్ హై స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఎదుట, వైరా
తేదీ : 24-05-2025
సమయం : 9 %ఖఎ
ఫోన్ నెంబర్: 9000937805 లను నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను పిలుపునిచ్చారు.

## నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు



**మహబూబాబాద్ జిల్లా గంగారం మే20(అక్షరం న్యూస్)**

మహబూబాబాదు జిల్లా గంగారం రైతు వేదికలో రైతు నేస్తం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగారం మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొని శాస్త్రవేత్తల సూచనలను తెలుసుకోవడం జరిగింది కార్యక్రమం అనంతరం వ్యవసాయ అధికారి వేణు యాదవ్ రైతులతో విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలి,లైసెన్సులు కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి, ఆ యొక్క రసీదును పంట పూర్తి కాలం వరకు రైతు దగ్గర భద్రపరచుకోవాలి, గ్రామాలలోకి నేరుగా వచ్చి విత్తనాలు అమ్మే వారి దగ్గర కొనుగోలు చేయకూడదు,అలాంటివారు ఎవరైనా మీ వద్దకు వస్తే తప్పకుండా వ్యవసాయ అధికారులకు తెలియజేయండి, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొనడం జరిగింది

## తభిత ఆశ్రమ నిరుపేద మహిళ వివాహ మహోత్సవం

### పెళ్లికూతురిని చేసి బట్టలు పెట్టిన బీజేపీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి





జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తభిత ఆశ్రమంలో నివసిస్తున్న నిరుపేద మహిళకు జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి గ్రామానికి చెందిన రాజేష్‌తో ఇటీవలే ఆశ్రమ నిర్వాహకులు వివాహ నిశ్చయించారు.ఆశ్రమంలో నివసిస్తున్న మహిళకు ఆశ్రమమే అండగా నిలిచి, ఆమెకు పునర్జీవనానికి మార్గం వేశారు.
21-05-25 శుక్రవారం పెద్దపల్లిలోని శ్రీ వేంకటేశ్వర కళ్యాణమండపంలో వివాహం జరుగుతుండగా, ఆశ్రమంలో వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి.
ఈ వేడుకలో బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి హాజరై పెళ్లికూతురిగా ముస్తాబవుతున్న మానస కి ప్రత్యేకంగా కొత్త వస్త్రాలు (బట్టలు) అందించి, ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ....
"ఈ సమాజంలో నిరుపేదలకు అండగా ఉండటమే నిజమైన సేవ అన్నారు.ఈ సందర్భంగా కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న మానస కి భవిష్యత్తులో అండగా ఉంటానని అన్నారు..ఆశ్రమ నిర్వాహకులు, వివాహాన్ని నిర్వహించిన మిత్రవర్గం, బంధుమిత్రులందరిని కందుల సంధ్యారాణి గారు ప్రత్యేకంగా అభినందించారు.

## జర్నలిస్టు బండి కుమార్ కు డాక్టరేట్..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 20( అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ డాక్టరేట్ కు ఎంపికయ్యారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన "ఇంటర్నేషనల్ ఫీస్ యూనివర్సిటీ" వారు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెరీదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ, సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి దక్షిణ భారతదేశం తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ ఊటీలో ఈ నెల 31 న ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేస్తున్నారు.

# ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**సామాజిక మాధ్యమాల్లో ఎయిడ్స్ నియంత్రణ పట్ల ప్రచారం కల్పించాలి**
**హెచ్ఐవి హెల్ప్ లైన్ నెంబర్ 1097 కు ప్రాచుర్యం కల్పించాలి**
**హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ, తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరంన్యూస్)

హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ, తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.

హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పన, హై రిస్క్ ఏరియాలో తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు ఎంత మంది సిబ్బంది ఉన్నారు, ఎన్ని స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయి, ఎయిడ్స్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణపై వాటి పని తీరు, వివరాలను పర్యవేక్షించేందుకు వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ముందుగా జిల్లాలో ఎయిడ్స్ హెచ్.ఐ.వి. వ్యాధి పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, హై రిస్క్ ఉన్న వర్గాలలో పెళ్లికి ముందు తప్పనిసరిగా పరీక్షలు చేసుకునేలా చూడాలని అన్నారు. తల్లికి ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్లు ముందుగానే తెలిస్తే బిడ్డకు వ్యాపించకుండా నిరోధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ప్రదర్శించేలా చిన్న చిన్న వీడియోలు, ఫోన్ మెసేజ్ తయారు చేయాలని అన్నారు. ప్రతి నెలా ఇటువంటి ఫోన్ మెసేజ్ వీడియోలను గ్రామ వాట్సప్ గ్రూపులలో ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు.

సరైన చికిత్స తీసుకొనే విధంగా, వచ్చిన వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నమోదవుతున్న కేసుల నియంత్రణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097 పట్ల ప్రాచుర్యం కల్పించాలని ఆసుపత్రిలో రిసెప్షన్, మందుల షాపు, క్యాంటీన్ వంటి వివిధ ప్రదేశాలలో పాంప్లెట్ లను ఉంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలకు నిర్వహించే ఆరోగ్య సమావేశాల్లో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు.
ఎయిడ్స్ వ్యాప్తి నియంత్రణకు విస్తృత ప్రచారంతో, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ తర్వాత బాధితులతో కాంటాక్ట్ ఉన్న వ్యక్తులకు కూడా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు రెగ్యులర్ గా అందించి వాడే విధంగా చూడాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు రెగ్యులర్ గా మందులు తీసుకోవాలని, వారిని ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల మందులను సబ్ సెంటర్ల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, అడిషనల్ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. పి. వెంకట రమణ, ఏ.ఆర్.టి. సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. పి. మోహన్ రావు, డేటా మేనేజర్ పి. శ్రీకాంత్, ఏ.పి.పి.ఏ., సి.ఎస్.సి. సి.ఎల్.హెచ్. లు, కౌన్సిలర్ లు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి**
**రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు**
**విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరంన్యూస్)

జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్ముతున్నారని, 99 శాతం వరకు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, ఒక్క శాతం కూడా పొరపాట్లు జరగకుండా రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులంతా ఒకేసారి నాట్లు వేయకుండా, ప్రణాళిక ప్రకారం నాట్లు జరిగేలా చూడాలని, ప్రతి మండలం పరిధిలో ఎప్పుడు నాట్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ తయారు చేసుకోవాలని, వరియేతర పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసిన సమయంలో రికార్డులు అప్ డేట్ కాకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల అమ్మకం సమయంలో రైతులకు తప్పనిసరిగా తేది, విత్తనం వివరాలతో సహా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ సమయంలో ప్రతి రైతు దగ్గర విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఏఈఓ లకు సూచించారు. జిల్లాలో విత్తనాల షాపుల తనిఖీ షెడ్యూల్ రూపొందించాలని, ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని, ప్రతి షాపును పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సీజన్ లో జిల్లాలో పత్తి, మిర్చి వంటి పంటలు 300 నుంచి 400 ఎకరాలలో దాదాపు 100 మంది రైతులు నకిలీ విత్తనాల బాధితులయ్యారని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతుల పక్షంగానే ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పని చేస్తుందని, రైతులకు నష్టం చేకూర్చాలని ఎవరైనా వ్యాపారి భావిస్తే వారి పట్ల జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వివిధ చట్టాలను వినియోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు డీలర్లకు తెలిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించే విత్తన డీలర్ల పట్ల అనవసరపు చర్యలు అధికారుల వైపు నుంచి కూడా ఉండవని, అనవసరంగా ఇబ్బందులకు గురి చేసే ప్రక్రియ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ లేని విత్తనాల రకాలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విస్తరణ అధికారి మిర్చి, వరి, మక్క వివిధ రకాల పంటలలో ఉపయోగించకూడని విత్తనాల రకాలపై తన క్లస్టర్ పరిధిలో ప్రకటన జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవిరాణి, వెంకటేశ్వర రావు, విజయచంద్ర, సరిత, మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ రిటైలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తిరంగ్ యాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నించినవారిపై దేశం ద్రోహం కేసు నమోదు చేయాలి..

**జాతీయవాదం పట్ల చిన్నచూపు తగదు..**
**శాంతి భద్రతలకు బీజెపి కట్టుబడి ఉంటుంది..**
**శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల వైఫల్యం..**
**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరంన్యూస్)

ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా ప్రాణాలకు తెగించి, ధైర్య సాహసాలను ప్రదర్శించిన ఆర్మీ జవాన్లు, ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్రమోడీలను కీర్తిస్తూ ఖమ్మం నగరంలో తిరంగ్ యాత్రను నిర్వహిస్తుంటే ఇద్దరు ముస్లిం యువకులు ర్యాలీని విచ్ఛిన్నం చేసే దిశగా దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. జవాన్లను కీర్తిస్తూ దేశాభిమానాన్ని చాటుకుంటున్న జాతీయవాదులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, వారిపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో తిరంగ్ యాత్ర సందర్భంగా జరిగిన ఘటన గురించి ఆయన పలు విషయాలను వెల్లడిరచారు. సోమవారం నగరంలోని ట్యాంక్‌బండ్ నుండి సర్దార్ వల్లబాయ్‌పటేల్ స్టేడియ వరకు జాతీయ వాదుల నేతృత్వంలో నిర్వహించిన తిరంగ్ యాత్ర విజయవంతంగా సాగిందని, అందులో భాగంగా ఇల్లందు క్రాస్‌రోడ్డు వద్ద ఇద్దరు అన్యమతస్తులు ర్యాలీని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో పోలీసులతో వాగ్వివాదం జరిగిందని వెల్లడిరచారు. ఆ వాగ్వివాదాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన జాతీయవాదులపై దుర్భషలాడటంతో పోలీసులు ఇద్దరు యువకులను పోలీసు స్టేషన్‌కి తరలించారని, అయితే ఇరువురు యువకులు కాస్తా 200 మందికి సమాచారం ఇచ్చి మత విద్వేషానికి కారణమయ్యారని ఆరోపించారు. ఈ క్రమంలో బిజెపి లీగల్ అడ్వయిజర్ వెంకట్ గుప్తా తమతోపాటు పోలీస్ స్టేషన్‌కు కేసు పెట్టే నిమిత్తం వచ్చి, తన కుటుంబ సభ్యులను ఇంటికి పంపేందుకు బయటకు వెళ్లగా సుమారు 200 మంది మూకుమ్మడిగా దాడి చేశారని, ఈ సంఘటన పోలీసుల సమక్షంలోనే జరగడంతో ఖంగుతిన్న పోలీసులు లాఠీ చార్జి నిర్వహించారని తెలిపారు. దేశ ప్రతిష్టను కీర్తించేలా జవాన్లు వీరోచిత పోరాటం చేస్తే దానికి మద్దతు తెలపాల్సిన భారతీయులు ఇలా మత విద్వేశాలను రెచ్చగొట్టడం బాధాకరమని, జాతీయవాదం పట్ల, భారత ఆర్మీ పట్ల ఇలా చిన్నచూపు తగదని హితవుపలికారు. ఇలా మత విద్వేశాలు రెచ్చగొట్టుకుంటే దాడులకు దిగడమే సరైన మార్గం అనుకుంటే జాతీయవాదులు ఒకొక్కరు ఒక ఆర్మీ జవాన్‌లా వ్యవహరిస్తారని, కానీ శాంతి భద్రతలు, ఒపిక అనేది ప్రతి ఒక్కరికీ ఉండాలి అనేదే భారత సిద్దాంతమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు బిజెపి కట్టుబడి ఉంటుందని, వాటిని విచ్ఛిన్నం చేయాలని చూస్తే చూస్తూ ఊర్కోబోమని హెచ్చరించారు. అనంతరం పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నున్నా రవికుమార్ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా ర్యాలీని అడ్డుకునేందుకు ప్రయత్నించి, భారతదేశంలో ఉండి, హిందుస్తాన్ ముర్దాబాద్.. పాకిస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేసిన వారిపై దేశద్రోహం కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని విమర్శించారు. ఇద్దరు వ్యక్తులు అనాలోచిత శైలి వలన మతాల మధ్య చిచ్చు ఏర్పడే పరిస్థితి ఏర్పడిరదని, భవిష్యత్తులో ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవీ.రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, అల్లిక అంజయ్య, నంబూరి రామలింగేశ్వరరావు, రవి రాథోడ్, బెనర్జీ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, దనియాకుల వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మే 20:
మండల స్థాయిలో ఉపాధ్యాయులకు పాటు నిర్వహించే వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ రెడ్డి కోరారు,
మంగళవారం మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ లో నిర్వహించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికిఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు ప్రాథమిక పాఠశాల స్థాయిలో బోధించే ఉపాధ్యాయులు నిరంతర పాఠ్యంశాలపై పట్టు సాధించినప్పుడే విద్యార్థులకు సులభమైన పద్ధతిలో విద్యార్థులను సంసిద్దులను చేయవచ్చని అందుకు అనుగుణంగానే ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,
వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి మండల ఆర్పిలుగా వెంకటేశ్వర్ రావు, సురేష్, సంతోష్ రెడ్డి, రాజు, వ్యవహరించారు,ఉపాధ్యాయులతో పాటు సిబ్బంది సమ్మయ్య, మల్లిఖార్జున్, రమేష్, కనకయ్య, జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు

## కార్మికులను బానిసలుగా మారుస్తున్న “కేంద్ర ప్రభుత్వం”

**–కార్మిక వ్యతిరేకవిధానాలను ఉపసంహరించుకోవాలి**
**–బిఆర్టియు జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 20 (అక్షరం న్యూస్):
కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలాంభిస్తూ 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని బిఆర్టియు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీడీ కార్మికులతో కలసి ప్లకార్డులతో నిరసన తెలిపారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నో ఏండ్లుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తొలగించి పెట్టుబడిదారులకు యాజమాన్యాలకు అనుకూలంగా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. దేశంలో నెలకొన్న యుద్ధ వాతావరణం కొన్ని అనివార్య కారణాల వలన సార్వత్రిక సమ్మెను జూలై 9 వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని ఇప్పటికైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వ%శీ% కార్మిక వ్యతిరేక విధానాలను మానుకొని కార్మిక వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని లేకుంటే రాబోయే రోజుల్లో కార్మిక వర్గ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. లక్షలాది మంది ఆధారపడి జీవనోపాది పొందుతున్న బీడీ పరిశ్రమపై అనేక ఆంక్షలు పెట్టి ఈ రోజు ఉపాధి లేకుండా చేసి బీడీ పరిశ్రమను నిర్వీర్యం చేసి కార్మికులను రోడ్డుపాలు చేయాలని చూస్తుందని మండిపడ్డారు.జూలై 9న తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా సంఘటిత అసంఘటిత అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ తప్పకుండా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బీడీ కార్మికులందరికీ ఎటువంటి నిబంధనలు లేకుండా 4000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## నాలుగు లేబర్ కోడ్ లు రద్దయ్యేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం.

**జూలై 9 సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని పిలుపు.**






భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 20 / అక్షరం న్యూస్ – :
కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా మంగళవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా రుద్రంపూర్ ఏరియా జిఎం కార్యాలయం ముందు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వం పై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భూక్య రమేష్ గుడెల్లి యాకయ్య కార్మికులకు పిలుపునిచ్చారు.
సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక రుద్రంపూర్ ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ప్ల కాడ్లతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెరిగిన ధరలు తగ్గించాలని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మొద్దని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా వేతనాలు అమలు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్లే కార్డ్ పట్టి నినదించారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులతో పాటు సింగరేణి లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు పర్మనెంట్ కార్మికులు కాంట్రాక్టు కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం అంతా ఒక్క తాటి మీద ఉండి సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రవి కుమార్, తాంద్ర విజయ్ కుమార్, కాంట్రాక్ట్ కార్మికులు ,తదితరులు పాల్గొన్నారు.



# ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్ల ప్రతుల దగ్ధం ... నిరసన ర్యాలీ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని మంగళవారం గోదావరిఖని లో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సమీపంలో బస్టాండ్ సమీపంలో 4 లేబర్ కోడ్స్ ప్రతులను దగ్ధం చేశారు. ఐఎఫ్టియు కార్యాలయం నుంచి జెండాలు ధరించి బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణలి మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం బ్రిటిష్ కాలం ( 1926 ) నుండి పెద్ద ఎత్తున పోరాటాలు చేసి అనేక చట్టాలను సాధించుకోవడం జరిగిందనీ 44 కార్మిక చట్టాలు కొనసాగుతున్నాయి. అందులో 29 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం కుదించి నాలుగు లేబర్ కోడ్ గా తీసుకురావడం జరిగింది. ఇందులో వేతనాల కోడ్, వృత్తి భద్రత ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్, సామాజిక భద్రత కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, వీటి ద్వారా 29 కార్మిక చట్టాలు రద్దు చేయబడతాయనీ.
ఈ కోడ్లను సవరించడంలో ప్రధానంగా భారతదేశంలో ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలు లక్షల కోట్ల ఆదాయాన్ని ఈ దేశానికి సమకూర్చిపెట్టే మినీ రత్న, మహారత్న, నవరత్న, బిరుదులు పొందిన ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ కూడా కార్పొరేట్ సంస్థలకు అమ్మడం కొరకు పూనుకొని అందు లో పని చేసే కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేయడం కొరకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ నాలుగు కోడ్లను తీసుకురావడం జరిగింది. ఈ నాలుగు కోడ్లను అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా తహతహలడుతుంది. ఈ నాలుగు కార్మిక కోడ్లను నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే గెజిట్ లో ప్రచురించింది. వాటి అమలు కోసం కేంద్ర ప్రభుత్వం విధివిధానాలను కూడా సిద్ధం చేసింది. గెజిట్ నోటిఫికేషన్ మాత్రమే మిగిలి ఉంది చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నాలుగు కోడ్లను అమలు కోసం అవసరమైన ఉద్యోగ నియామకాలు భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. కార్పొరేట్ల ప్రయోజనాలను తీర్చడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం చాలా ఆసక్తిగా ఉంది. అయినా మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కార్మికుల వ్యతిరేకతకు భయపడి లేబర్ కోడ్లను అమలు చేయడానికి వెనుకాడుతుంది. అయితే ఇప్పుడు వాటిని అమలు చేయడానికి చేసే ప్రయత్నాలు చివరి దశలో ఉన్నట్లు కనిపిస్తుంది. అందువల్ల ఈ నాలుగు లేబర్ కోడ్లను పూర్తిగా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి కార్మిక వర్గం ఒక పెద్ద మిలిటెంట్ ఉద్యమాన్ని నడపాల్సిన అవసరం ఉంది. కార్మికుల వ్యతిరేకత నేపథ్యంలోనే పార్లమెంట్ ఆమోదించిన పారిశ్రామిక వివాదాల చట్టానికి (1982)లో చేసిన సవరణలు కాని పార్లమెంటు ఆమోదించిన కార్మిక చట్టాలలో చేసిన కొన్ని మార్పులను సవరణలు అమలు చేయడానికి ప్రభుత్వాలు నిలిపివేశాయని ఈ సందర్భంగా అన్నారు. కనుక జాతీయ వ్యాప్తంగా పెద్దన్న పాత్ర పోషిస్తున్న కార్మిక సంఘాలు కార్మికులని ఈ నాలుగు లేబర్ కోట్లు అమలైతే జరిగే నష్టాన్ని చైతన్యం చేయాల్సిన పని ఉంది భారతదేశంలో ఉన్న లక్షలాది మంది కార్మికులని ఐక్యం చేయాల్సిన అవసరం ఉంది అది చేయకుండా కేవలం నిరసన కార్యక్రమాలతోని బిజెపి ప్రభుత్వం తీరాదని ఈ సందర్భంగా జాతీయ కార్మిక వర్గాన్ని కోరుతున్నాం. అన్నారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి నాలుగు లేబర్ కోట్లను రద్దు చేసే వరకు పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు నాయకులు ఎ వెంకన్న, డి బ్రహ్మానందం,ఈ నరేష్ ,బి అశోక్, ఈదునూరి రామకృష్ణ ,ఐ రాజేశం, జి మల్లేశం, బి బుచ్చమ్మ, అనే ఎడ్ల రవికుమార్, కె రాజేశ్వరి, కె శారద, మేరీ, ఇరుగురాల గట్టయ్య, బి శ్రీనివాస్, ఓదెలు, లింగయ్య లు తదితరులు పాల్గొన్నారు.







## ఎన్టీపీసీ లేబర్ గేటు వద్ద నల్ల బ్యాడ్జీలతో యునైటెడ్ ఫోరం నిరసన



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జిలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకమైన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా దేశంలోని అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె లో అన్ని రంగాల్లో ఉన్న కార్మిక వర్గం పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నిరసన కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం నాయకులు భూమల్ల చందర్, నాంసాని శంకర్, చిలుక శంకర్, ఈ భూమయ్య, ఆర్ రాజ మల్లయ్య, గిట్ల లక్ష్మారెడ్డి, ఎండి జమీల్, సిహెచ్ సత్యం, ఏ శ్రీనివాస్, వెంకటేష్, దండ రాఘవరెడ్డి, సమ్మిరెడ్డి, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ ఫలితాల్లో మండలాన్ని అగ్రభాగాన నిలపాలి

### జిల్లా రిసోర్స్ పర్సన్ ఈర్ల సమ్మయ్య





**ఓదెల/ పెద్దపల్లి మే 20 (అక్షరం న్యూస్)**
నిర్దేశించిన బోధనాభ్యసన ప్రక్రియలను పగడ్బందీగా అమలు చేస్తూ ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసి (ఎఫ్ఎల్ఎన్) ఫలితాల్లో వచ్చే విద్యా సంవత్సరంలో జిల్లాను అగ్రభాగాన నిలపాలని జిల్లా రిసోర్స్ పర్సన్ ఈర్ల సమ్మయ్య కోరారు. మంగళవారం ఆయన ఓదెల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎంఈఓ యర్రా రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఆయన పరిశీలకులుగా హాజరయ్యారు. శిక్షణ జరుగుతున్న తీరును గమనించి, పలు అంశాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పిల్లల్లోని అంతర్గత శక్తులను వెలికి తీసి, తగిన అభ్యాసం కల్పించడం ద్వారా వారు ఉన్నత స్థానానికి చేరుతారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సహకార భావంతో కలిసిమెలిసి పని పనిచేసినప్పుడు పాఠశాల పిల్లల్లో అద్భుతమైన ప్రగతిని సాధించవచ్చన్నారు. ప్రయోగాలు చేయించడం, కృత్యాధార బోధన చేయడం వల్ల పిల్లల్లో భావనలు, శాస్త్రీయ దృక్పథం, శాశ్వతమైన విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించవచ్చని డీఆర్పీ ఈర్ల సమ్మయ్య తెలిపారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు, ఎంఈఓ యర్రా రమేష్ మాట్లాడుతూ ఐదు రోజుల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో అనేక విషయాల పట్ల అవగాహన పొంది, వాటిని పాఠశాలల్లో చక్కగా అమలు చేయాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని, అందువల్ల ఉపాధ్యాయులందరూ తల్లిదండ్రులు, గ్రామస్తులతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని, పాఠశాల అభివృద్ధి, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు మందగట్టయ్య, రౌతు కవీశ్వర్, ఎ.కిరణ్, పుల్లూరి శ్రీనివాస్, ఎస్. సత్యనారాయణ, ఎ.చేరాలు, పి.అశోక్, టి. సురేష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది వెంకటేష్, కుమారస్వామి, సిఆర్పిలు తిరుపతి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీపై అందుబాటులో జీలుగా విత్తనాలు

**– మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 20 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలో 50 శాతం సబ్సిడీపై జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు.అరస్క బేగంపేటలో 95 క్వింటాళు ,,డీసీమ్స్ కల్వచర్లలో 70 క్వింటాళ్లు, డీసీమ్స్ సుందిళ్లలో 85 క్వింటాళ్ల జిలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఒక బ్యాగు 30 కేజీలు ఉండునని, బ్యాగు ధర 42 75 రూపాయలు సబ్సిడీ పోను రైతు 2137.5 రూపాయలు చెల్లించాలని తెలిపారు. పట్టాదారు పాస్బుక్ ఆధార్ కార్డులు సమర్పించి పర్మిట్ పొంది విక్రయ కేంద్రాలలో విత్తనాలు తీసుకోవాలని తెలిపారు. పచ్చి రొట్టె ఎరువులు అయినా జీలుగా విత్తనాల వాడటం వల్ల భూసారం పెంపొంద పడుతుందని సేంద్రియ కర్బనం వృద్ధి చెంది నీటి నిలువ శాతం పెరగడం వల్ల అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. అదేవిధంగా జీడిగా వాడటం వల్ల నత్రజని మొక్కకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూరియా వినియోగం తగ్గి పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## డీ.ఈ.ఈ.టి ద్వారా వచ్చే అవకాశాలనుద

# యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

**..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**లిలిడీ.ఈ.ఈ.టి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి మే -20 అక్షరం న్యూస్**
డీ.ఈ.ఈ.టి (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ) ద్వారా వచ్చే అవకాశాలను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డీ.ఈ.ఈ.టి పని తీరు పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందించే పరిశ్రమలు, వివిధ వాణిజ్య సంస్థలకు నిరుద్యోగులకు వారధిగా పనిచేసేందుకు ప్రభుత్వం డీ.ఈ.ఈ.టి (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ) ను ఏర్పాటు చేసిందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫారం పై 1810 మంది యువత ఉపాధి అవకాశాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పొందేందుకు డీ.ఈ.ఈ.టి చాలా ఉపయోగపడుతుందని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఇందులో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని అవకాశాలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. లిజిల్లాలో డీ.ఈ.ఈ.టీ పట్ల విస్తృత ప్రచారం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫారం ద్వారా యువతకు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయని, వారి నైపుణ్యాల ఆధారంగా అర్హత గల ఉద్యోగాన్ని , నైపుణ్యాలను పెంచుకునేందుకు శిక్షణ సంస్థల సమాచారాన్ని , విద్యార్థులకు ఇంటర్న్ షిప్ అప్రెంటిషిప్ లకు సంబంధించిన సమాచారం అందుతుందని అన్నారు.లి
ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్,డి. ఆర్. డి. ఓ. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్య అభివృద్ధి శిక్షణతో ఉపాధి అవకాశాలు పెంపు

**....రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు**

**త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సర్వే నిర్వహణ**

**సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి, ప్రతినిధి మే-20 అక్షరం న్యూస్**

వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం లిరామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి నందు సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం)ను రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ,లి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి సింగరేణి సంస్థ నిరుద్యోగ యువతీ యువకులలో వృత్తి నైపుణ్యత పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం వివిధ ఏరియాలలో ఇలాంటి



శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తుందన్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా సుమారు 38 కోర్సులలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబడుతుందని, అలాంటి శిక్షణా కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు.
నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. శిక్షణ పొందే అభ్యర్థులు సర్టిఫికెట్ కోసమే కాకుండా, పూర్తిస్థాయిలో శిక్షణ పొంది నిజమైన నైపుణ్యాన్ని సాధించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని అన్నారు. రాష్ట్రంలో త్వరలో స్కిల్ సర్వే నిర్వహించి, నిరుద్యోగులకు వివిధ విభాగాలలో ఉన్నటువంటి నైపుణ్యత ఆధారంగా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాన్ని ఒక కళాశాలగా అభివృద్ధి చేసి, ఇక్కడి నుండే నియామకాలు చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, హెచ్.ఆర్.డి. విభాగం జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి, రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘ నాయకులు కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.నరసింహులు, ఎస్వోటుజిఎం బి.వి.సత్యనారాయణ, వివిధ గనుల,విభాగాల అధిపతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరుపై సానుకూలంగా స్పందించిన మంత్రులు


## రాష్ట్ర రెవెన్యూ, ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రులకు టియుడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో వినతి పత్రాలు

**పెద్దపల్లి ప్రతినిధి మే 20 అక్షరం న్యూస్**

జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేసే విషయమై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. మంగళవారం జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరితోటలో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరైన మంత్రులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల ప్రభుత్వ స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కోసం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకానికి బదులు రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని, వివిధ కారణాల వల్ల మృతి చెందే జర్నలిస్టులకు రైతు బీమా వలే రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలనీ కోరారు. అక్రిడిటేషన్ కార్డు గల జర్నలిస్టులందరికి ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే విధంగా చొరవ చూపాలని, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 నుంచి 75% వరకు రాయితీ కల్పించాలని, జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్, ఆయా మండల కేంద్రాల్లో ప్రెస్ భవన్ ల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

లిఇళ్ల స్థలాలపై కలెక్టర్కు ఫోన్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు..లి

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో గుర్తించాలని శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఫోన్ చేసి ఆదేశించారు. స్థలాలు గుర్తించగానే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని, ఈ విషయమై పెద్దపల్లి, రామగుండం శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కలిసి మాట్లాడుకుని తమ సమస్యను పరిష్కరిస్తామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్రసంపత్ కుమార్ గౌడ్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమూర్తి యాదవ్, భూకల సారయ్య, సీనియర్ జర్నలిస్టులు గుడ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, కల్వల శంకర్, తిరుపతి గౌడ్, లక్ష్మీపతి, అశోక్, సతీష్ రెడ్డి, రంజిత్, నాగపురి తిరుపతి, జె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## భారత జవాన్లకు మద్దతుగా తీరంగ యాత్ర విజయవంతం చేయండి శనిగరపు రమేష్

**ఓదెల/ పెద్దపల్లి మీ 20 (అక్షరం న్యూస్)**



ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న భారత త్రివిధ దళాలకు మద్దతుగా 23న జిల్లా కేంద్రంలో ఐఐటి మైదానంలో జాతీయ జెండా ఆపరేషన్ సింధూరం తిరంగా యాత్రకు మండలంలోని బిజెపి పార్టీ అభిమానులు దేశభక్తులు పాల్గొనాలని అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని అక్షరం ప్రతినిధితో మాట్లాడిన బిజెపి మండల మాజీ అధ్యక్షులు శనిగర రమేష్ కాశ్మీర్ పహల్గాం జరిపిన మరణ హెూమానికి దీటుగా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని పాకిస్తాన్ తీవ్రవాదులను హతమార్చి భారతదేశం పౌరుషం చూపించిన భారత జవాన్లకు మద్దతుగా మనమంతా తిరంగా యాత్రకు తో మద్దతు తెలిపాలని భారత త్రివిధ దళాలకు మద్దతుగా పెద్దపల్లి జిల్లాలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు రాష్ట్ర పార్టీ ఆదేశాలతో పెద్దపెల్లి జిల్లా తిరంగా యాత్ర కన్వీనర్ మాజీ శాసనసభ్యులు కాజీపేట లింగన్న ఆధ్వర్యంలో తిరంగాయాత్ర ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని దేశభక్తులంతా భారీ ఎత్తున హాజరై యాత్రను విజయవంతం చేసి భారత జవాన్లకు మద్దతు తెలిపాలని కోరారు

## శిక్షణతో వ్యక్తి వ్యక్తిత్వంలో మార్పు రావాలి

**– తూ తూ మంత్రంగా శిక్షణ అయితే సరిపోదు**

**– ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**–స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 20 అక్షరం న్యూస్:**





స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ( నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం) లో మీరిచ్చే శిక్షణలో వ్యక్తి వ్యక్తిత్వంలో మార్పు వచ్చి ఎక్కడైనా ఉద్యోగం చేసుకోవాలని శక్తి రావాలని రాష్ట్ర ఐ.టి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి నందు సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం)ను రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విశిష్ట అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అధ్యక్షత వహించి, సింగరేణి సంస్థ ద్వారా పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు వివిధ విభాగాల్లో ఉచితంగా ఇస్తున్న శిక్షణ గురించి తెలియజేశారు. తదుపరి మంత్రి మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిరుద్యోగ యువతీ యువకులలో వృత్తి నైపుణ్యత పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం వివిధ ఏరియాలలో ఇలాంటి శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తుందన్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా సుమారు 38 కోర్సులలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబడుతుందని, అలాంటి శిక్షణా కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. శిక్షణ పొందే అభ్యర్థులు సర్టిఫికెట్ కోసమే కాకుండా, పూర్తిస్థాయిలో శిక్షణ పొంది నిజమైన నైపుణ్యాన్ని సాధించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని, త్వరలో రాష్ట్రంలో స్కిల్ సర్వే నిర్వహించి, నిరుద్యోగులకు వివిధ విభాగాలలో ఉన్నటువంటి నైపుణ్యత ఆధారంగా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాన్ని ఒక కళాశాలగా అభివృద్ధి చేసి, ఇక్కడి నుండే నియామకాలు చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ, హెచ్.ఆర్.డి. విభాగం జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి, రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘ నాయకులు కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.నరసింహులు, ఆర్.డి.ఓ. సురేష్, ఎస్వోటుజిఎం బి.వి.సత్యనారాయణ, వివిధ గనుల,విభాగాల అధిపతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే డిపో వద్ద సిఐటియు ప్లే కార్డ్స్‌తో నిరసన.





**జ్యోతి నగర్ మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నివసిస్తూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా రామగుండం డిపో వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ప్లే కార్డ్స్ తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రాల్లోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలను అనుసరిస్తూ కార్మికులు పోరాడు సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి కార్మిక హక్కుల్ని కాలరాచే విధంగా నాలుగు లేబర్ కోర్లను అమలు చేయుటకు సిద్ధపడింది, కార్మికులుసంఘం పెట్టుకోకుండా, సమ్మె హక్కు లేకుండా పనిగంటలు 8 నుండి 12 గ.పెంచే విధానాన్ని అమలు చేయచూస్తున్నది. ఇప్పటికే కనీస వేతనాలు,చట్టాలు అమలు కాక కార్మికులు గురవుతున్నారు, అంతేకాకుండాదేశ ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అమ్మకానికి పెడుతున్నది. 2020 విద్యుత్ చట్టం పేరుతో ప్రజలపై ప్రైవేటు వారి చేతిలో విద్యుత్ సంస్థను పెట్టచూస్తున్నది , ఐక్య పోరాటాలతో కార్మిక హక్కుల్ని ప్రజల ఆస్తుల్ని ఐక్య పోరాటాలతోకాపాడుకోవాలని అన్నారు కనీస వేతనం 26,000 నిర్ణయించాలని నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ప్రభుత్వరంగసంస్థల ప్రైవేటీకన్నా నిలిపి వేయాలని 2020 విద్యుత్ చట్ట సవరణ రద్దు చేయాలని, కనీస పెన్షన్ 9000 రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, గిట్ల లక్ష్మారెడ్డి రైల్వే కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు కే తిరుపతి,. ఐ మురళి, ఎస్ రాజమౌళి బి సతీష్ బి శివ నాయక్ బి రాజు ఇష్తకార్, జి సతీష్, లాలూ నాయక్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 2 బంగారు పతకాలు,3వెండి పతకాలు ,3 కాంస్య పతకాల సాధన**

**అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే-20 అక్షరం న్యూస్**

అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, మే 17 18 తేదీలలో ఉత్తరాఖండ్ హరిద్వార్ ఓకేనావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కరాటే 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. అంతర్జాతీయ కరాటే 2025 పోటీలలో పెద్దపల్లి మహాత్మ జ్యోతిభా పూలే పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. అండర్ 14 కట్ ఆఫ్ కుమితి విభాగంలో 2 బంగారు పతకాలు, 3వెండి పతకాలు, 3 కాంస్య పతకాలు సాధించారని అన్నారు.అండర్ 14 కటాస్ కుమితి విభాగంలో టి. శరణ్య బంగారు వెండి, పతకం జి.కృష్ణవేణి బంగారు, కాస్య పథకం జీ.వైష్ణవి వెండి కాస్య పథకం టి రక్షిత వెండి కా కాస్య పథకం యు కీర్తన వెండి కాశ్యం పథకం సాధించడం జరిగిందని తెలిపారు .అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్, ప్రిన్సిపాల్ మనిదీప్తి ఇన్స్పెక్టర్ అలేఖ్య విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు .

## పోలీస్ డిపార్ట్మెంట్‌కి అభినందనలు తెలిపిన..

### ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బేగ్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరంన్యూస్)**

సోమవారం ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన తిరంగా ర్యాలీలో కొన్ని అవాంఛనీయమైన సంఘటనలు జరగటం వలన పోలీస్ డిపార్ట్మెంట్ రెండు వర్గాల వ్యక్తులను పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లడం జరిగింది. స్టేషన్లో రెండు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి ప్రశాంతమైన వాతావరణం తెచ్చారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావతం కాకుండా ఉండేటట్టు ఉండాలని ఇరువార్గాలకు చెప్పి పంపించడం జరిగింది . దీనికి గాను ఖమ్మం పోలీస్ డిపార్ట్మెంట్ కి అభినందనలు తెలిపారు.

# దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టాం..

పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి..దప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం..

6 వేల ప్రైవేట్ సర్వేయర్లను నియమించి అవసరమైన శిక్షణ అందిస్తాం.. ప్రతి రెవెన్యూ గ్రామంలో జూన్ 2 నుంచి రెవెన్యూ అధికారి నియామకం..

తహసిల్దార్ నుంచి సి.సి.ఎల్.ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు.. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి మే 20 అక్షరం న్యూస్**

పెద్దపల్లి నియోజకవర్గంలోని ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం రోజున ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం – 2025 పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు గారు,ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ &పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్ గారు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు గార్లతో కలిసి పాల్గొన్న గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..అనంతరం రైతు సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ శాఖ మంత్రి పరిష్కరించాలని కోరారు..ఎలిగేడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన 150 మంది లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామని అన్నారు.రాష్ట్రంలోని ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు.గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి 3 సంవత్సరాలు గడిచిన రూల్స్ తీసుకుని రాలేదని, ఱమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులకు పరిష్కారం అవుతాయని అన్నారు. పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదని అన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని జూన్ 2 నాటికి నియమిస్తామని, ప్రతి సంవత్సరం రెవెన్యూ రికార్డు మాన్యువల్ గా రాసి గ్రామంలో నోటీసు బోర్డుపై అతికిస్తామని మంత్రి తెలిపారు.భూ సరిహద్దులతో పాటు భూమి కొలతలు పూర్తిగా వందే విధంగా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. కర్ణాటక రాష్ట్రం విధానాలను ఆలోచిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలో 6 వేల లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లను ఏర్పాటు చేస్తున్నామని , వీరికి మరో వారం రోజులలో శిక్షణ ప్రారంభం అవుతుందని అన్నారు. తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని అనేక మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. కోర్టుల్లో లేని ప్రతి భూ సమస్య పరిష్కరించడమే భూ భారతి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ సమావేశం నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారని, మొదటగా ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, జూన్ రెండు లోపు ఎంపిక చేసిన పైలెట్ మండలాలలోని భూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థలో ఏదైనా సమస్య వస్తే కోర్టు వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు.సిసిఎల్ఏ స్థాయిలో న్యాయం జరగకపోతే ప్రజలు కొత్తగా ఏర్పడిన ట్రిబ్యునల్ సంప్రదించ వచ్చని, రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి మండలం ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారుల రైతుల వద్దకు వస్తారని, రైతుకు ఎటువంటి సమస్య లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాల కతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 20 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్, రైతు భరోసా, డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పేదల కోసం అమలు చేశామని అన్నారు. అర్హులందరికీ త్వరలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా అందించేందుకు సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని అన్నారు.యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. గిరిజనులకు ఉన్న పోడు భూములను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని 12 వేల 600 కోట్లతో చేపట్టిందని అన్నారురాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి వర్యులు డి. శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ..గతంలో సాగు నీరు కోసం రైతులు పడే ఇబ్బందులకు ప్రతి రోజూ ముందు ఉండి పోరాటం చేసిన నాయకులు నేడు ప్రజాప్రతినిధిగా ఉండటం సంతోషంగా ఉందని అన్నారు. ఎస్సారెస్పీ డీ 83,డీ86 కాల్వల క్రింద పూర్తి స్థాయి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు గారు కీలక పాత్ర పోషించారని అన్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులు టెండర్లు పూర్తవుతున్నాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఎమ్మెల్యే విజయరమణ రావు గారు పని చేస్తున్నారని తెలిపారు.భారతదేశ సరిహద్దుల అంశంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా తమ మద్దతు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు గారు స్పష్టం చేశారు. గతంలో ఇందిరా గాంధీ అమెరికా నాయకత్వం ఎదిరించి పాకిస్తాన్ ను యుద్ధంలో చిత్తు చేసి ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని, నేడు అమెరికా ఒత్తిడికి తలొగ్గి రాజీపడటం దురదృష్టకరమని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల లోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేదలకు రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తున్నామని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 57 వేల ఖాళీలను సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంగా గత ప్రభుత్వం అసలు గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించ లేక పోయిందని అన్నారు. రైతులకు 2 లక్షల పంట రుణ మాఫీ, సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ , రైతు కూలీలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ఎటువంటి సమస్యలు ఉన్న కోర్టు వెళ్లాల్సి ఉండేదని, నేడు భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు..ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ..గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు పేరుతో రైతులకు చాలా నష్టం జరిగిందని అన్నారు. నేడు గౌరవ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సరానికి దాదాపు కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో గత పాలకుల హయాంలో లక్షా 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా నేడు ప్రజా ప్రభుత్వంలో 2023–24 లో 2 లక్షల 58 వేల 502 మెట్రిక్ టన్నులు, 2024–25 లో 2 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని అన్నారు.పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే రైతులకు ముందుస్తుగా 48 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లింపు చేశామని , దీనికి కృషి చేసిన కలెక్టర్ , జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన పేదలకు నేడు ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ధూళికట్ట, ముప్పిరితోట, రాములపల్లి, నారాయణపూర్, కొత్తపల్లి, సుగ్లాంపల్లి గ్రామాలను కలుపుతూ రాజీవ్ రహదారి వరకు 12 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, రాబోయే 15 రోజులలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఎలిగేడు మండలానికి నూతన పోలీస్ స్టేషన్ మంజూరు చేసుకున్నామని, 15 రోజులలో వీటి ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.






## జాబ్ మేళాను ప్రతి ఒక్క నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలి

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...

### పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమావేశం.





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 21/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వైరా నియోజకవర్గ ఐదు మండలాల ఎపీడీ వోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో, పోలీస్ శాఖ వారితో , మెప్మ, ఐకెపి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... వైరా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరుద్యోగి యువతీ యువకులకు మంచి అవకాశాలను కల్పించడానికి ఉద్యోగ కల్పన నియోజకవర్గంలో జరగాలని తద్వారా వారికి మంచి ఉజ్వల భవిష్యత్తును అందించిన వారం అవుతామని సింగరేణి కాలరీస్ వారి సహకారంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సారధ్యంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యుడైన నా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జాబ్ మేళాను నిర్వహించదలచిన ప్రతి ఒక్క నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థాయిలో మీ మీ గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు ఎక్కువగా దీన్ని ప్రచారం చేసి యువత ఉద్యోగ దిశగా ప్రయాణం చేసే విధంగా ప్రచారం చేసి రేపు తేదీ 24 5 2025న శనివారం రోజు నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వైరా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు నిరుద్యోగి యువతి యువకులు ఒక సదా అవకాశాన్ని పరిపుష్టిగా ఉపయోగించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ముందుగా గ్రామ లెవల్లో ఈ యొక్క మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత యువకులకు తెలియజేయాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శులదేనని స్పష్టంగా తెలియజేసి గ్రామాల్లోని ఇళ్లకుడ్లు పోస్టర్లు ప్రజలకు చేరవేసి రేపు వైరాలో జరగబోయే మెగా జాబ్ మేళాలో పాల్గొనవలసిందిగా మీరందరూ మొబలైజేషన్ చేయాలని వారందరికీ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , ఐదు మండలాల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేందర్, తలారి చంద్ర ప్రకాష్, మంగీలాల్ నాయక్, వైరా ఏసిపి రెహమాన్, మున్సిపల్ కమిషనర్ చింత వేణు, సిఐ సాగర్, వైరా ఎస్ఐ రామారావు, కొణిజర్ల ఎస్ఐ సూరజ్, జూలూరుపాడు ఎస్ఐ గుగులోత్ రవి, ఏన్కూర్ ఎస్ఐ రఫీ, ఐదు మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ పార్కింగ్ ఛార్జీలు తగ్గించాలి.. వై విక్రమ్





### మోడీ విధానాల ఫలితంగానే కాంట్రాక్టర్ లు నిలువ దోపిడీ...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగర వాసులను పార్కింగ్ ఛార్జీల పేరుతో నిలువుదోపిడీ చేస్తున్న రైల్వే పార్కింగ్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్ లో టూ వీలర్ పార్కింగ్ లో పెడితే గంటకు 10 రూపాయలు చొప్పున రెండు రోజులకు అక్షరాల 485 రూపాయలు వాహనదారులు దగ్గర నిలువుదోపిడీ వసూలు చేస్తున్నారు అని ఆరోపించారు. టూ వీలర్ కాకుండా నాలుగు చక్రాల వాహనాలకు డబుల్ చార్జీ వసూలు చేస్తున్నారు అని విమర్శించారు. ఒక ప్రయాణికుడు తన వెళ్ళవలసిన ట్రైన్ టిక్కెట్ కంటే ఎక్కువగా పార్కింగ్ పేరుతో వసూలు చేస్తున్నారు అని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాలను తన మిత్రులకు అప్పనంగా అమ్మేసి పనిలో కేంద్ర ప్రభుత్వం వుందని దానిలో భాగంగానే రైల్వే స్టేషన్ లను కూడా ప్రైవేటు సంస్థలకు అమ్మేసి పనిలో పడ్డారు అని ఆరోపించారు. మోడీ విధానాల ఫలితంగానే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు అని ఆరోపించారు. వెంటనే పార్కింగ్ ఛార్జీలు తగ్గించకపోతే రైల్వే స్టేషన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం పార్టీ బృందం రైల్వే స్టేషన్ పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. అక్కడ కనీస సౌకర్యాలు లేవు అని స్టేషన్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం ఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, బి మధు, భుక్యా శ్రీనువాసురావు, వజినేపల్లి శ్రీనువాసురావు, ఎస్ కె నాగులు మీరా, బండారు యాకయ్య, మెటమర్రి జగన్మోహన్ రావు, గుమ్మడి బిక్షం, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు యోధులు కామ్రేడ్ దొడ్డ నారాయణ వర్ధంతి

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 20/ తల్లాడ (అక్షరంన్యూస్)**

జననేత, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు తండ్రి, కమ్యూనిస్టు పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ దొడ్డ నారాయణ వర్ధంతి వేడుకలు అన్నారుగూడెం గ్రామ స్థానిక ప్రధాన కూడలిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, మరియు మరి కొంతమంది స్థానిక నాయకులు పాల్గొని అమర జీవి దొడ్డ నారాయణ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం మీ ఆశయ సాధనకై,మీరిచ్చిన స్ఫూర్తితో ముందుకెళ్లి నిరంతరం ప్రజాసేవలో ఉంటామని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,సుంకర రాజారావు,ఆ పార్టీ సీనియర్ నాయకులు సుంకర రోశయ్య,పులి నరసింహారావు,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఇస్నపల్లి శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గోల్ల ప్రభాకర్,చాకలి ఐలమ్మ యూనియన్ గ్రామ కమిటీ సభ్యులు తాళ్లూరి బుల్లి రాములు,గోన వీరయ్య,గోన వేలాద్రి,ముస్లిం నాయకులు షేక్ మదర్ సాహెబ్,జానీ, ఐడే,నాయకులు వెంకటేశ్వర్లు,గోల్ల పున్నం, నరసింహారావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# సోలార్ విద్యుత్ రంగంలో జపాన్ అద్భుత ఆవిష్కరణ..



టెక్నాలజీ.. ఈ పేరు చెబితే చాలు.. మనకు ముందుగా గుర్తుకు వచ్చేది జపాన్. ప్రపంచ దేశాలతో పోలిస్తే వీరు సాంకేతిక రంగంలో 50 ఏళ్లు ముందుంటారనే చెప్పవచ్చు. అమెరికా అణుబాంబు దాడి తరువాత భారీ ఎత్తున నష్టపోయినప్పటికీ అంతే వేగంగా పుంజుకుని, చిన్న దేశమైనా బలమైన ఆర్థిక వ్యవస్థగా మారిన తీరు ఇతర దేశాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. జపాన్ దేశవాసులు అనేక రంగాల్లో సాధిస్తున్న ప్రగతికి ప్రపంచం నివ్వెరపోతూనే ఉంది. తాజాగా వారు విద్యుత్ రంగంలోనూ మరో అద్భుతమైన ఆవిష్కరణ చేశారు. దీంతో రానున్న రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి.

పరిష్కారం కనుగొన్న జపాన్..ప్రపంచ వ్యాప్తంగా ఏటా జనాభా భారీ ఎత్తున పెరుగుతున్న విషయం తెలిసిందే. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పౌరులకు సదుపాయాలను కల్పించడంలో ప్రపంచ దేశాలు శ్రమిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా జనాభా అవసరాలకు తగినట్లుగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ప్రపంచ దేశాలకు కష్టంగా మారింది. జపాన్ కూడా ఈ రంగంలో పెను సవాళ్లనే ఎదుర్కొంటోంది. 2011లో వచ్చిన సునామి కారణంగా ఆ దేశం భారీ ఎత్తున నష్టపోయింది. ఫుకుషిమా న్యూక్లియర్ రియాక్టర్ పూర్తిగా ధ్వంసమైంది. దీంతో పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినట్లుగా విద్యుత్ ను ఉత్పత్తి చేయడం జపాన్‌కు సవాల్‌గా మారింది. అయితే ఇందుకు గాను ఆ దేశం ఎక్కువగా సోలార్ విద్యుత్‌పై ఆధార పడింది. కానీ సోలార్ పవర్ ప్లాంట్లను పెట్టాలంటే భారీ ఎత్తున స్థలం అవసరం. అయితే ఇందుకు కూడా జపాన్ పరిష్కారాన్ని కనుగొంది.

ఏమిటీ.. పెరోవ్‌స్కైట్ సెల్స్..?సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో వాడే ప్యానెల్స్‌లో సిలికాన్ అనే పదార్థాన్ని ఉపయోగిస్తారు. అయితే దీని కన్నా మరింత మెరుగైన సింథటిక్ మినరల్ ను జపాన్ సైంటిస్టులు తాజాగా అభివృద్ధి చేశారు. %జూవతీశీజంఎ్‌వ% (పెరోవ్‌స్కైట్) అని పిలవబడుతున్న ఈ పదార్థం స్ఫటిక నిర్మాణాన్ని పోలి ఉంటుంది. ఇది సిలికాన్ కన్నా చాలా తేలిగ్గా మరింత సౌకర్యవంతంగా వంగే గుణాన్ని కలిగి ఉంటుంది. సిలికాన్ కన్నా పెరోవ్‌స్కైట్ 43 శాతం సమర్థవంతంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. సిలికాన్ కన్నా పెరోవ్‌స్కైట్ సెల్స్ 29 శాతం అదనంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. ఇవి 20 న్యూక్లియర్ రియాక్టర్‌లతో సమానమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం జపాన్ అంతటా సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో పెరోవ్‌స్కైట్ సెల్స్‌ను వాడడం మొదలు పెట్టారు.

ప్రపంచ దేశాలకు మార్గం..అందులో భాగంగానే 2040 వరకు పెరోవ్‌స్కైట్ సెల్స్ సహాయంతో ఏకంగా 20 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో 2050 వరకు కర్బన ఉద్గారాలను పూర్తిగా సున్నా స్థాయికి తెచ్చే మిషన్ విజయవంతంగా పూర్తవుతుందని భావిస్తున్నారు. సోలార్ విద్యుత్ రంగంలో జపాన్ చేసిన ఈ ఆవిష్కరణ మూలంగా తక్కువ స్థలంలోనే ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు వీలు కలుగుతుంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా భారీ ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కూడా ఇది మార్గాన్ని సుగమం చేస్తుంది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో జపాన్ చేసిన ఈ ఆవిష్కరణ ప్రపంచ దేశాలకు మార్గం చూపిస్తుందని భావిస్తున్నారు.

టెక్నాలజీ.. ఈ పేరు చెబితే చాలు.. మనకు ముందుగా గుర్తుకు వచ్చేది జపాన్. ప్రపంచ దేశాలతో పోలిస్తే వీరు సాంకేతిక రంగంలో 50 ఏళ్లు ముందుంటారనే చెప్పవచ్చు. అమెరికా అణుబాంబు దాడి తరువాత భారీ ఎత్తున నష్టపోయినప్పటికీ అంతే వేగంగా పుంజుకుని, చిన్న దేశమైనా బలమైన ఆర్థిక వ్యవస్థగా మారిన తీరు ఇతర దేశాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. జపాన్ దేశవాసులు అనేక రంగాల్లో సాధిస్తున్న ప్రగతికి ప్రపంచం నివ్వెరపోతూనే ఉంది. తాజాగా వారు విద్యుత్ రంగంలోనూ మరో అద్భుతమైన ఆవిష్కరణ చేశారు. దీంతో రానున్న రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి.

పరిష్కారం కనుగొన్న జపాన్..

ప్రపంచ వ్యాప్తంగా ఏటా జనాభా భారీ ఎత్తున పెరుగుతున్న విషయం తెలిసిందే. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పౌరులకు సదుపాయాలను కల్పించడంలో ప్రపంచ దేశాలు శ్రమిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా జనాభా అవసరాలకు తగినట్లుగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ప్రపంచ దేశాలకు కష్టంగా మారింది. జపాన్ కూడా ఈ రంగంలో పెను సవాళ్లనే ఎదుర్కొంటోంది. 2011లో వచ్చిన సునామి కారణంగా ఆ దేశం భారీ ఎత్తున నష్టపోయింది. ఫుకుషిమా న్యూక్లియర్ రియాక్టర్ పూర్తిగా ధ్వంసమైంది. దీంతో పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినట్లుగా విద్యుత్ ను ఉత్పత్తి చేయడం జపాన్‌కు సవాల్‌గా మారింది. అయితే ఇందుకు గాను ఆ దేశం ఎక్కువగా సోలార్ విద్యుత్‌పై ఆధార పడింది. కానీ సోలార్ పవర్ ప్లాంట్లను పెట్టాలంటే భారీ ఎత్తున స్థలం అవసరం. అయితే ఇందుకు కూడా జపాన్ పరిష్కారాన్ని కనుగొంది.

ఏమిటీ.. పెరోవ్‌స్కైట్ సెల్స్..?సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో వాడే ప్యానెల్స్‌లో సిలికాన్ అనే పదార్థాన్ని ఉపయోగిస్తారు. అయితే దీని కన్నా మరింత మెరుగైన సింథటిక్ మినరల్ ను జపాన్ సైంటిస్టులు తాజాగా అభివృద్ధి చేశారు. %జూవతీశీజంఎ్‌వ% (పెరోవ్‌స్కైట్) అని పిలవబడుతున్న ఈ పదార్థం స్ఫటిక నిర్మాణాన్ని పోలి ఉంటుంది. ఇది సిలికాన్ కన్నా చాలా తేలిగ్గా మరింత సౌకర్యవంతంగా వంగే గుణాన్ని కలిగి ఉంటుంది. సిలికాన్ కన్నా పెరోవ్‌స్కైట్ 43 శాతం సమర్థవంతంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. సిలికాన్ కన్నా పెరోవ్‌స్కైట్ సెల్స్ 29 శాతం అదనంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. ఇవి 20 న్యూక్లియర్ రియాక్టర్‌లతో సమానమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం జపాన్ అంతటా సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో పెరోవ్‌స్కైట్ సెల్స్‌ను వాడడం మొదలు పెట్టారు.

ప్రపంచ దేశాలకు మార్గం..అందులో భాగంగానే 2040 వరకు పెరోవ్‌స్కైట్ సెల్స్ సహాయంతో ఏకంగా 20 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో 2050 వరకు కర్బన ఉద్గారాలను పూర్తిగా సున్నా స్థాయికి తెచ్చే మిషన్ విజయవంతంగా పూర్తవుతుందని భావిస్తున్నారు. సోలార్ విద్యుత్ రంగంలో జపాన్ చేసిన ఈ ఆవిష్కరణ మూలంగా తక్కువ స్థలంలోనే ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు వీలు కలుగుతుంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా భారీ ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కూడా ఇది మార్గాన్ని సుగమం చేస్తుంది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో జపాన్ చేసిన ఈ ఆవిష్కరణ ప్రపంచ దేశాలకు మార్గం చూపిస్తుందని భావిస్తున్నారు.

# ఉప్పు నీటిలో కరిగే ప్లాస్టిక్..

## అభివృద్ధి చేసిన జపాన్ శాస్త్రవేత్తలు



టోక్యో: జపాన్ శాస్త్రవేత్తలు కొత్త రకం ప్లాస్టిక్‌ను అభివృద్ధి చేశారు. దీనిని ఉపయోగించుకునే సమయంలో అది దృఢంగానే ఉంటుంది. కానీ అవసరం తీరిపోయిన తర్వాత దానిని ఉప్పు నీటిలో వేస్తే, వేగంగా కరిగిపోతుంది. హానికరం కానటువంటి మిశ్రమాలుగా విడిపోతుంది. దీని ప్రభావం పర్యావరణంపై తక్కువగా ఉంటుంది.ఆర్ఐకేఈఎన్ సెంటర్ ఫర్ ఎమర్జెంట్ మాటర్ సైన్స్‌లోని రీసెర్చర్ టకుజో అయిడా నేతృత్వంలోని బృందం ఈ ప్లాస్టిక్‌ను అభివృద్ధి చేసింది. భూమిలో కాని, నీటిలో కాని కరగని ప్లాస్టిక్స్‌తో ఏర్పడుతున్న సమస్యను పరిష్కరించడం కోసం ఈ బృందం సుప్రా మాలిక్యులర్ ప్లాస్టిక్స్‌తో ప్రయోగాలు చేసింది. క్రాస్-లింక్డ్ సాల్ట్ బ్రిడ్జెస్‌గా ఏర్పడే రెండు అయానిక్ మోనోమర్స్‌ను కలిపింది. రెండు మోనోమర్లను మిశ్రమం చేయడం ద్వారా ఈ కొత్త ప్లాస్టిక్స్‌ను అభివృద్ధి చేశారు.

# కంచ గచ్చిబౌలికి కేంద్ర సాధికార కమిటీ రాక




హైదరాబాద్: (అక్షరంన్యూస్)

సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికార కమిటీ (సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- పర్యావరణ మందింపు కమిటీ) గురువారం కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించనుంది. ఈ మేరకు కమిటీ బుధవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకుంది. కమిటీ రెండు రోజుల పాటు నగరంలో పర్యటించనుంది. పర్యావరణ, అటవీ శాఖల సాధికార కమిటీ చైర్మన్ సిద్ధాంత దాస్.. సాధికార కమిటీకీ చైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, సీపీ గోయల్, సునిల్ లిమయి, జేఆర్ భట్ సభ్యులుగా ఉన్నారు. తాజ్‌కృష్ణా హోటల్‌లో బసచేసిన ఈ కమిటీ గురువారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకుంటుంది. అనంతరం కంచ గచ్చిబౌలి భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులపై అధ్యయనం చేయనుంది. రెండో రోజు పర్యావరణ చట్టాల ఉల్లంఘనపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంస్థలు, ఎన్జీవోలు, విద్యార్థులతో చర్చించనుంది. అటవీ శాఖ అధికారుల నుంచి అనుమతి లేకుండా అభివృద్ధి కార్యకలాపాల పేరుతో కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వం చెట్లను తొలగిస్తుందంటూ వచ్చిన ఫిర్యాదులపై మార్చి 31వ తేదీన సుప్రీం కోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి వచ్చిన కేంద్ర సాధికార కమిటీ నివేదిక అత్యంత కీలకం కానుంది. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించారు. కమిటీ పర్యటనకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఇందిరమ్మ ఇళ్లలో సంచార జాతులకు ప్రాధాన్యం!

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ఇందిరమ్మ ఇళ్ళ మంజూరులో బీసీ కులాల్లో నిరుపేదలకు ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ బీసీ కమిషన్ తీర్మానించింది.



గతనెలలో బీసీ కమిషన్ బృందం వేములవాడ, జగిత్యాల, సిరిసిల్ల, ఆమన్‌గల్, అచ్చంపేట తదితర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సంచార జాతుల పరిస్థితులను అధ్యయనం చేసి, వారు ఎంతో దయనీయ పరిస్థితిలో ఉన్నట్లు గుర్తించిందని కమిషన్ చైర్మన్ నిరంజన్ బుధవారం జరిగిన కమిషన్ సమావేశంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో సంచార జాతులకు చెందిన వారికి ఇళ్ళు, ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకే వారికి ఇళ్ల కేటాయింపు, ఆర్థిక సాయం అందించే పథకాల్లో ప్రాధాన్యం కల్పించాలని తీర్మానం చేశామని చెప్పారు.

## మమతా బెనర్జీకి కోర్టు

# ధిక్కార నోటీసు..



ఎస్ఎస్‌సీ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ 26,000 మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు సమర్థించింది. దీనిని బహిరంగంగా మమతా బెనర్జీ సవాలు చేశారు.

మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు.. ఎందుకంటేకోల్‌కతా: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ (%మీుఎఖ్‌ు దీుఅవతీయవవ%) చిక్కుల్లో పడ్డారు. రాష్ట్ర స్కూల్ సర్వీస్ కమిషన్ (%బూజ%) రిక్రూట్‌మెంట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బహిరంగంగా విమర్శించడంపై ఆమెకు కోర్టు ధిక్కార నోటీసు జారీ అయింది. స్వచ్ఛంద సంస్థ (%చీ+ూ%) 'ఆత్మదీప్' తరపున న్యాయవాది సిద్ధార్థ్ దత్తా ఈ నోటీసులు జారీ చేశారు. ఎస్ఎస్‌సీ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ 26,000 మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు సమర్థించింది.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 8న బహిరంగంగా మమతాబెనర్జీ తప్పుపట్టడం అత్యున్నత న్యాయస్థానానికి ఉన్న అథారిటీని బలహీనపరచడమేనంటూ ఆమెకు పంపిన నోటీసులో స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. సుప్రీంకోర్టుకున్న అధికారాలను ఉద్దేశ్యపూర్వకంగా ధిక్కరించినట్టు స్పష్టమవుతోందని, తీర్పును వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని ప్రోత్సహించే విధంగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని ఈ నోటీసు పేర్కొంది.కాగా, 26,000 మంది టీచర్ల నియమకాల రద్దును మమతా బెనర్జీ ఇటీవల సవాలు చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఎవరి ఉద్యోగమైనా ఊడబెరికే హక్కు ఎవరికుంటుంది? ఎవరికీ ఉండదు. మా ప్లాన్ 'ఏ' రెడీగా ఉంది, బి,సి,డి,ఈ కూడా రెడీగా ఉంది. ఈ మాట అన్నందుకు నన్ను జైలులో పెట్టొచ్చు. అయినా ఖాతరు చేయను" అని మమతా బెనర్జీ అన్నారు. కోర్టు నిర్ణయం వెనుక "కుట్ర" ఉందని కూడా ఆరోపించారు. విద్యావ్యవస్థను నాశనం చేయడమే లక్ష్యమని, అర్హులైన టీచర్లను దొంగలు, అనర్హులుగా ముద్రవేసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.

# జిన్‌పింగ్ చాలా స్మార్ట్..

## టారిఫ్ వార్ వేళ చైనా అధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు



అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై ట్రంప్ 125 శాతం ప్రతీకార సుంకాలు విధించగా.. ప్రతిగా అగ్రరాజ్యంపై చైనా 84 శాతం టారిఫ్‌లు విధించింది. ఈ టారిఫ్ వార్ వేళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రశంసల వర్షం కురిపించారు. జిన్‌పింగ్ చాలా స్మార్ట్ అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. 'జిన్‌పింగ్ చాలా స్మార్ట్. తెలివైన వ్యక్తి. ఎప్పుడు ఏం చేయాలో అతనికి బాగా తెలుసు. దేశం అంటే ఆయనకు అమితమైన ప్రేమ. ఆ విషయం నాకు బాగా తెలుసు. సుంకాలపై వాళ్లు అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుంటారని నేను అనుకుంటున్నా. త్వరలోనే దీనిపై చర్చించేందుకు జిన్‌పింగ్ నుంచి మాకు ఫోన్ కాల్ వస్తుందని భావిస్తున్నా. దానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు. చైనాపై అధిక టారిఫ్‌లు విధించి మరీ ఆ దేశాధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు కురిపించడం ఆసక్తికరంగా మారింది.మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో ఆందోళనలు చెలరేగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రతీకార సుంకాలపై నిర్ణయాన్ని 90 రోజులపాటు వాయిదా వేశారు. చైనా మినహా అన్ని దేశాలకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. చైనాపై మాత్రం వెంటనే పెంచిన సుంకాలు అమల్లోకి రాగా.. తాజా సవరింపులతో డ్రాగన్‌పై ప్రతీకార సుంకాలు గరిష్టంగా 125 శాతానికి చేరడం గమనార్హం. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ఇవి గురువారం నుంచి అమల్లోకి రానున్నాయి. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినైట్టెంది.

# మంచినీళ్లు లేని ఊళ్లో తాను ఉండను..

# భర్తను వదిలేసి వెళ్లిపోయిన భార్య

## కాపురంలో చిచ్చురేపిన నీటి ఎద్దడి! -భర్త ఫిర్యాదుతో

## ఎట్టకేలకు పైప్‌లైన్ వర్క్ ప్రారంభం

## బీజేపీ పాలిత ఎంపీలో ఘటన

**భోపాల్:** గ్రామంలో ఏర్పడిన నీటి ఎద్దడి ఓ కుటుంబంలో చిచ్చురేపింది. మంచినీళ్లు లేని ఊళ్లో తాను ఉండలేనంటూ ఓ ఇల్లాలు తన భర్తను వదిలి పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. మధ్యప్రదేశ్‌లోని దేవ్ర గ్రామంలో జరిగిన అ ఘటన మంగళవారం వెలుగుచూసింది. దేవ్ర గ్రామంలో నివసించే జితేంద్ర సోని రోజువారీ కూలీ చేసుకుని బతికే కార్మికుడు.జిల్లా ప్రధాన కార్యాలయానికి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవ్ర గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రస్థాయిలో ఉంది. గ్రామంలో ఉన్న ఒకే ఒక్క బోరుబావి వద్ద బిందెడు నీళ్ల కోసం గ్రామస్థులు రోజంతా బారులు తీరి ఉండాల్సిందే. ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకును ప్రభుత్వం నిర్మించినా దానికి నీటి సరఫరా ఏర్పాట్లు లేవు. గ్రామంలో నల్లా కనెక్షన్లు అసలే లేవు.నీటి సమస్యను భరించలేక తన భార్య పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయిందని, పిల్లల చదువులు దెబ్బతింటాయని చెప్పినా భవిష్యత్తు లేని గ్రామంలో తన పిల్లలు ఏం బాగుపడతారని ఆమె నిలదీసిందని జితేంద్ర జిల్లా అధికారుల వద్ద వాపోయాడు. దీంతో స్పందించిన అధికారులు వెంటనే గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రజారోగ్య ఇంజనీరింగ్(పీహెచ్ఈ) శాఖను ఆదేశించారు.

## మెదడు ఆరోగ్యంగా..

మతిమరపు (డిమెన్షియా), కుంగుబాటు (డిప్రెషన్), పక్షవాతం.. మూడూ వేర్వేరు సమస్యలే. కానీ వీటి మధ్య విడదీయలేని బంధమే ఉంది. వీటిల్లో ఏదో ఒక సమస్యతో బాధపడేవారిలో మిగతా సమస్యలూ కనిపిస్తున్నట్టు అమెరికా పరిశోధకుల అధ్యయనంలో బయటపడింది. అంటే పక్షవాతం గలవారిలో కుంగుబాటూ ఉండొచ్చు.

మతిమరపు (డిమెన్షియా), కుంగుబాటు (డిప్రెషన్), పక్షవాతం.. మూడూ వేర్వేరు సమస్యలే. కానీ వీటి మధ్య విడదీయలేని బంధమే ఉంది. వీటిల్లో ఏదో ఒక సమస్యతో బాధపడేవారిలో మిగతా సమస్యలూ కనిపిస్తున్నట్టు అమెరికా పరిశోధకుల అధ్యయనంలో బయటపడింది. అంటే పక్షవాతం గలవారిలో కుంగుబాటూ ఉండొచ్చు. లేదూ కుంగుబాటు, డిమెన్షియా రెండూ తలెత్తొచ్చు. దీనికి కారణం మెదడులోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతినటం. ఇందుకు అధిక రక్తపోటు, మధుమేహం దోహదం చేస్తుండొచ్చని పరిశోధకులు చెబుతున్నారు. వీటిని అదుపులో ఉంచుకున్నట్టయితే పక్షవాతాన్ని 60%, డిమెన్షియాను 40%, వృద్ధాప్యంలో కుంగుబాటును 35% వరకూ తగ్గించుకోవచ్చని తేలింది. ఈ మూడు సమస్యల ముప్పు కారకాలు ఒకదాంతో మరోటి ముడిపడి ఉంటాయి. ఒకదాన్ని అదుపులో ఉంచుకుంటే మరోటీ నియంత్రణలోకి వస్తుంది. ఉదాహరణకు- మామూలుగా కన్నా మరింత ఎక్కువగా వ్యాయామం చేస్తున్నారనుకోండి. అధిక బరువు, ఏకాంతం వంటి ముప్పు కారకాలూ అదుపులోకి వస్తాయి. ఒక్క దెబ్బకు చాలా పిట్టలన్నమాట.

**ఇలా కాపాడుకోవచ్చు**

- మతిమరపు, కుంగుబాటు, పక్షవాతం ముప్పును తగ్గించుకోవటానికి ఈ అధ్యయనం కొన్ని మార్గాలనూ సూచించింది.
- మద్యం అలవాటు గలవారు పరిమితం చేసుకోవాలి.
- మెదడుకు పదును పెట్టే పుస్తక పఠనం, పజిళ్లు సాధించటం, చదరంగం ఆడటం వంటి పనులు చేయాలి.
- కూరగాయలు, పండ్లు, పాలు, చేపలు, గింజపప్పులు ఎక్కువగా తినాలి.
- ఒక మాదిరి లేదా తీవ్ర శారీరక శ్రమ, వ్యాయామం చేయాలి.
- జీవితానికో లక్ష్యాన్ని నిర్దేశించుకొని, పాటుపడాలి.
- వీలైనంత ఎక్కువగా సామాజిక సంబంధాలు నెలకొల్పుకోవాలి.

## పేగుకు అక్రోట్ల రక్ష

**పెద్ద పేగును ఆరోగ్యంగా ఉంచుకోవాలని అనుకుంటున్నారా? పెద్ద పేగు క్యాన్సర్ బారినపడకూడదని భావిస్తున్నారా? అయితే ఆహారంలో అక్రోట్లనూ (వాల్‌నట్స్) చేర్చుకోండి. వీటిని తినటం వల్ల కణ అంతర్గత వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్), పెద్దపేగు క్యాన్సర్ ముప్పు తగ్గుతున్నట్టు క్యాన్సర్ ప్రివెన్షన్ రీసెర్చ్ పత్రికలో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంది.**

పెద్ద పేగును ఆరోగ్యంగా ఉంచుకోవాలని అనుకుంటున్నారా? పెద్ద పేగు క్యాన్సర్ బారినపడకూడదని భావిస్తున్నారా? అయితే ఆహారంలో అక్రోట్లనూ (వాల్‌నట్స్) చేర్చుకోండి. వీటిని తినటం వల్ల కణ అంతర్గత వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్), పెద్దపేగు క్యాన్సర్ ముప్పు తగ్గుతున్నట్టు క్యాన్సర్ ప్రివెన్షన్ రీసెర్చ్ పత్రికలో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంది. ఇంతకీ అక్రోట్లే ఎందుకు? వీటిల్లో ఎలగిటానిన్స్ అనే వృక్ష రసాయనాలుంటాయి. పేగు బ్యాక్టీరియా ప్రత్యేకించి వీటిని విచ్ఛిన్నం చేసి, యూరోలిథిన్స్ అనే వాపు నివారణ అణువులుగా మార్చేస్తుంది. అందువల్ల ఇవి క్యాన్సర్‌ను నిరోధించటానికీ ఉపయోగపడగలవు. అక్రోట్లను తిన్నవారి రక్తం, మూత్రం, మల నమూనాలు అన్నింటిలోనూ వాపుకారక సూచికల మోతాదులు తక్కువగా ఉంటున్నట్టు ప్రయోగ పరీక్షలో బయటపడటం గమనార్హం. పెద్దపేగులో తలెత్తే బుడిపెల్లోనూ రోగ నిరోధక కణాలు సక్రమంగా పనిచేసేలా చూడటానికీ ఇవి తోడ్పడు తుండటం విశేషం.

## నీరెప్పుడు తాగాలి?

**శరీరంలోని పనులు సజావుగా సాగటానికి నీరు తప్పనిసరి. ఎప్పుడు నీరు తాగాలనేది చిత్రమైన ప్రశ్నగా అనిపించొచ్చు గానీ కొన్ని సమయాల్లో ప్రత్యేకించి తాగాల్సిన అవసరముంటుంది.**

శరీరంలోని పనులు సజావుగా సాగటానికి నీరు తప్పనిసరి. ఎప్పుడు నీరు తాగాలనేది చిత్రమైన ప్రశ్నగా అనిపించొచ్చు గానీ కొన్ని సమయాల్లో ప్రత్యేకించి తాగాల్సిన అవసరముంటుంది.

**ఆకలిగా అనిపించినప్పుడు**

ఆకలేస్తే నీరు తాగటమేంటని అనుకుంటున్నారా? దాహం వేస్తున్నప్పుడూ ఆకలిగా అనిపించొచ్చు మరి. చాలామంది దీన్ని అర్థం చేసుకోలేరు. ఎందుకంటే ఆకలి, దాహం.. రెండింటి ప్రేరకాలనూ మెదడు ఒకేలా గుర్తిస్తుంది. కాబట్టి ఆకలిగా అనిపించినప్పుడు (ముఖ్యంగా ఏదైనా తిన్నా కూడా) ముందుగా కాస్త నీరు తాగి చూడండి. ఆకలి తగ్గినట్టు అనిపిస్తే దాహమే కారణమన్నమాట.

**నిద్ర లేవగానే..**

నిద్రలేవగానే నోరు పుక్కిలించాక ఓ గ్లాసు నీళ్లు తాగటం మంచిది. అందులో కాస్త నిమ్మరసం కలిపితే ఇంకా మంచిది. రాత్రంతా ఖాళీగా ఉన్న శరీరానికిది మంచి ఉత్తేజం కలిగిస్తుంది. విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు, యాంటీఆక్సిడెంట్లూ అందుతాయి.

**చెమట పోస్తున్నప్పుడు**

ఎండ వేడి, తేమ వాతావరణంలో చెమట రూపంలో నీరు బయటకు వెళ్లిపోతుంది. వ్యాయామం చేస్తున్నప్పుడు కూడా. శరీర ఉష్ణోగ్రత పెరుగుతున్నప్పుడు దాన్ని చల్లబరచటానికి శరీరం చేసే ప్రయత్నమిది. దీన్ని భర్తీ చేసుకోవటానికి తగినంత నీరు తాగటం తప్పనిసరి. వ్యాయామానికి ముందూ, వ్యాయామం చేస్తున్నప్పుడు, తర్వాతా నీళు తాగాలి.

**జబ్బు పడినప్పుడు**

జబ్బుల నుంచి కోలుకోవటంలో నీరు కీలక పాత్ర పోషిస్తుంది. విరేచనాలు, వాంతులు, జ్వరం వచ్చినప్పుడు ఒంట్లోంచి చాలా నీరు పోతుంది. వీటికి సంబంధించిన లక్షణాలు కనిపిస్తున్నప్పుడే కొద్దికొద్దిగా నీరు తాగటం మొదలెట్టాలి. దాహం వేయకపోయినా విధిగా తాగాలి. మద్యం, కూల్‌డ్రింకులు, కాఫీల వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇవి ఒంట్లోంచి మరింత ఎక్కువ నీరు బయటకు వెళ్లేలా చేస్తాయి.

నెలసరి సమయంలో

మహిళలు రుతుక్రమం ఆరంభం కావటానికి ముందు, అవుతున్నప్పుడు తగినంత నీరు తాగితే నెలసరి నొప్పి వంటి ఇబ్బందులు తగ్గుతాయి. కడుపు నొప్పి, తలనొప్పికి దారితీసే ప్రధాన కారణాల్లో ఒంట్లో నీరు తగ్గటం ఒకటి. ఎక్కువగా నీరు తాగే యువతుల్లో నెలసరి నొప్పి కలిగే సమయం తగ్గుతున్నట్టు ఇటీవలి అధ్యయనం పేర్కొంటోంది. నొప్పి మందుల అవసరమూ తగ్గుతున్నట్టు వెల్లడైంది.

**మధ్యాహ్నా బడలిక వేళ**

మధ్యాహ్నా వేళ బడలికగా, నిరుత్సాహంగా అనిపిస్తే చాలామంది చేసే పని కాఫీ, టీ తాగటం. వీటి కన్నా గ్లాసు నీరు తాగటం మేలు. ఇందులో కాస్త నిమ్మరసం పిండుకుంటే ఒంట్లో నీటిశాతం పెరగటమే కాదు, ఉత్సాహమూ ఇనుమడిస్తుంది. నీటికీ ఉత్సాహానికి ప్రత్యక్ష సంబంధముంది మరి.

# ఇలా చేస్తేనే... మన వెన్ను మనకు దన్ను

నడుము నొప్పి సమస్య ఇప్పుడు విపరీతంగా విస్తరించిపోతోంది. కుర్రకారు నుంచి వృద్ధుల వరకూ దాదాపు అందర్నీ వేధిస్తోంది. దీనికి ఈ కసరత్తులే పరిష్కారం!

నిటారుగా నిలవలేం. తీరుగా కూర్చోలేం. నాలుగు అడుగులు నడవలేం. కనీసం హాయిగా నిద్ర కూడా పోలేం. అదీ... నడుము నొప్పి అంటే! కుర్రకారు నుంచి వృద్ధుల వరకూ దాదాపు అందర్నీ వేధిస్తోంది. ఈ ఇబ్బందిని తప్పించుకోవడానికి వ్యాయామం ఒకటే మార్గం! ఎంత బిజీగా ఉన్నా నిత్యం వెన్నును మరింత దృఢతరం చేసే కొన్ని తేలికపాటి వ్యాయామాలు చెయ్యాలి! అప్పుడే మన వెన్ను మనకు దన్నుగా నిలుస్తుంది.

నడుము నొప్పి ఎన్నో కారణాలతో రావచ్చు. కానీ 90-95 శాతం మందిలో మాత్రం దీనికి తీవ్రమైన అనారోగ్య సమస్యలేం కారణం కాదు. చాలామందిలో అస్తవ్యస్తమైన జీవనశైలి కారణంగా నడుము మీద ఒత్తిడి పెరిగి వచ్చే నొప్పులే ఎక్కువ. దాదాపు 80-85 మంది జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు దీన్ని అనుభవిస్తున్నారని గణాంకాలు చెబుతున్నా నేటి మారుతున్న జీవనశైలి కారణంగా ఇప్పుడీ సమస్య చాలా చిన్నవయసులోనే వేధించటం మొదలుపెడుతోంది. ఇటువంటి వెన్నునొప్పి ఏమంత ప్రమాదకరం కాకపోయినా ఒకసారి మొదలైతే ఇంటి పనులు, ఆఫీసు పనులు, ప్రయాణాలు.. అన్నీ ఇబ్బందికరంగా పరిణమించి జీవితం దుర్భరంగా, నరకంగా మారుతుంది. అందుకే అంతా వెన్నును విస్మరించకుండా దాని మీద కాస్త శ్రద్ధ పెట్టటం అవసరం.

మన వెన్ను లేలేత కొమ్మలా వంగుతుంటుంది, కానీ అదే సమయంలో గట్టి కర్రలా దృఢంగానూ ఉంటుంది. అందుకే ఇదో సంక్లిష్టమైన నిర్మాణం. దీనిలో దండ కట్టినట్టుండే ఎముక పూసలు, వాటి మధ్య మెత్తటి డిస్కులు, వాటిని కదిలించే కండరాలు, వాటికి దృఢత్వాన్నిచ్చే టెండన్లు.. ఇలా రకరకాల భాగాలు అనుసంధానమై, కలిసికట్టుగా కదులుతుంటాయి. వీటిలో దేనిలో సమస్య తలెత్తినా పక్క భాగాలపై ప్రభావం పడుతుంది. అంతిమంగా ఇది వెన్నునొప్పికి దారి తీస్తుంది. వీటి మధ్య డిస్కులు జారినా, నాడులు నొక్కుకున్నా.. ఇలా చాలా కారణాల వల్ల రావచ్చుగానీ ఇటువంటి తీవ్ర సమస్యలు లేకుండా కేవలం దైనందిన జీవితంలో భంగిమలు సరిగా లేకపోవటం, దాని మూలంగా ఈ కండరాలు, టెండన్ల వంటి వాటి మీద ఒత్తిళ్లు పెరగటం, అవి బలహీనపడటం వల్లే చాలామందిలో నొప్పులు వేధిస్తున్నాయి.

**మొగ్గలోనే వంచాలి!**

జీవనశైలి కారణంగా వచ్చే రకం నడుము నొప్పులు- సాధారణంగా ఒకేసారి హఠాత్తుగా రావు. ఆరంభ దశలో ఏదైనా పని చేస్తున్నప్పుడు కొద్దిపాటి అసౌకర్యంలా మొదలై క్రమేపీ రోజురోజుకూ పెరుగుతుంటాయి. చాలామంది ఇలా అసౌకర్యంగా ఉన్న దశలో నిర్లక్ష్యం చేసి తిరిగేస్తూ, ముదురుతున్న దశలో ఏవో నొప్పుల బిళ్లలు వేసుకుని నెట్టుకొద్దామని చూస్తుంటారు. ఈ ధోరణి వల్ల చివరికి ఏ కాస్త పని చేసినా కూడా తీవ్రమైన నొప్పి వేధించే స్థితికి చేరుకుంటారు. కాబట్టి నొప్పి ముదరక ముందే వెన్ను వ్యాయామాలను ఆశ్రయించటం ఒక్కటే సరైన పరిష్కారం!

**భంగిమల మీద దృష్టి**

మన రోజువారీ పనులు చూస్తే నిలబడటం, కూర్చోవటం, చాలాసేపు ఒకే భంగిమలో ఉండిపోయి పనిచేస్తుండే 'స్టాటిక్' భంగిమలు కొన్ని కనబడతాయి. వీటిల్లో వెన్నెముక కదలికలు అంతగా ఉండవు. ఇక నడక, పరుగులు, ఆటలు, బరువులెత్తటం, తొయ్యటం, లాగటం వంటి 'డైనమిక్' భంగిమలు మరో రకం. వీటిలో వెన్నెముక కదలికలు చాలా ఎక్కువగా ఉంటాయి. వెన్ను ఆరోగ్యంగా ఉండేందుకు రెండింటిలోనూ జాగ్రత్తగా ఉండటం అవసరం. బరువులు ఎత్తేప్పుడు, శ్రమతో కూడిన పనులు చేసేటప్పుడు వంగటం, లేవటం వంటివి సరైన విధంగా చెయ్యకపోతే కండరాలు పట్టేయొచ్చు. అలాగే కూర్చోవటం వంటి ఒకే భంగిమలో ఎక్కువసేపు ఉండిపోయినా వెన్నుపై ఒత్తిడి పెరుగుతుంది. ఉదాహరణకు కూచున్నప్పుడు మన నడుము పూసలపై ఏడు రెట్ల అధిక బరువు పడుతుంది.

మన వెన్నెముక మొత్తం.. కటి ఎముక మీద నిలబడి ఉంటుంది. ఇది నిటారుగా నిలబడేందుకు రకరకాల కండరాలు, కండర బంధనాలు తోడ్పడుతుంటాయి. చాలాసేపు కూర్చున్నప్పుడు, నిలబడ్డప్పుడు, పని చేస్తున్నప్పుడు సరైన భంగిమలో లేకపోతే వీటిలో కొన్ని కండరాలు వదులు కావటం, మరికొన్ని బిగుసుకుపోవటం జరుగుతుంటుంది. ఇవన్నీ నొప్పికి దారితీసేవే. కాబట్టి ఈ భంగిమల్లో జాగ్రత్త అవసరం. చాలామంది కూర్చునేటప్పుడు, నిలబడేటప్పుడు వెన్నెముకని నిటారుగా ఉంచాలని చెబుతుంటారుగానీ వాస్తవానికి ఎక్కువసేపు అలా ఉండటం కష్టం. కాబట్టి ఎవరైనా- చూడటానికి ఎబ్బెట్టుగా లేకుండా, మనకు సౌకర్యంగా అనిపించేలా, ఎక్కువసేపు అలాగే ఉన్నా ఇబ్బంది పెట్టని భంగిమలో ఉండటం ముఖ్యం. ఈ మూడూ ఉంటే దాన్ని సరైన భంగిమే అనుకోవచ్చు. ఇవి చేసే పనులను బట్టి, వ్యక్తులను బట్టి మారిపోతుంటాయి.

**వ్యాయామాలే విరుగుడు**

నొప్పులు రాకుండా ఉండాలన్నా, మొదలైన నొప్పులు సర్దుకోవాలన్నా నిత్య వ్యాయామాలే కీలకం. నొప్పి వేధిస్తున్నప్పుడు- ఏయే కండరాలు సమస్యకు కారణమవుతున్నాయో గుర్తించి వాటిని బలోపేతం చేసేందుకు వ్యాయామాలు సూచిస్తారు. నొప్పి తీవ్రంగా ఉంటే ముందుగా నొప్పి నివారిణి మాత్రలు, అల్ట్రాసౌండ్ థెరపీ, ట్రాక్షన్, ఐఎఫ్‌టీ వంటి చికిత్సలతో నొప్పి తగ్గేలా చేసి తర్వాత వ్యాయామాలు చేయిస్తారు. సాధారణ వెన్నునొప్పులు చాలా వరకూ ఈ భంగిమలు, వ్యాయామలతోనే పూర్తిగా తగ్గిపోతాయి.

కొన్నిసార్లు శరీర భాగాలను కదిలిస్తే నొప్పి ఎక్కువవ్వొచ్చు. కదిలించకపోతేనేమో కండరం క్షీణిస్తుంది. ఇలాంటి సమయాల్లో 'ఐసోమెట్రిక్' వ్యాయామాలు బాగా ఉపయోగపడతాయి. వీటితో ఆయా కండరాలు బలోపేతం అవుతాయి. వెన్ను నొప్పి విషయంలో ఈ ఐసోమెట్రిక్ వ్యాయామాలతో పాటు ఫ్రీ, రెసిస్టెన్స్, కోర్ వ్యాయామాలూ మంచి ఫలితాలిస్తాయి. వ్యాయామంతో బిగుసుకుపోయిన కండరాలను వదులుగా, వదులైన వాటిని బిగుతుగా, బలహీనంగా ఉన్నవాటిని దృఢంగా చేయొచ్చు. వీటితో నొప్పి దాదాపు పూర్తిగా తగ్గిపోతుంది. అయితే నొప్పి తీవ్రంగా ఉంటే దాన్ని తగ్గించుకున్నాకే వ్యాయామాలు ఆరంభించాలి.

**జాగ్రత్తలు ముఖ్యం**

వెన్ను వ్యాయామాలన్నీ అందరికీ సరిపడకపోవచ్చు. ఏదైనా వ్యాయామం చేస్తున్నప్పుడు నొప్పి రాకూడదు. అలా నొప్పి వస్తోందంటే ఆ వ్యాయామం సరిపడదనో లేక సరిగా చెయ్యటం లేదనో అర్థం. నిజానికి వ్యాయామం చేస్తున్నప్పుడు కాస్తయినా ఉపశమనంగా అనిపించాలి. నొప్పి అనిపిస్తే వెంటనే ఆపెయ్యాలి. వ్యాయమాలను ఆరంభంలో నెమ్మదిగా, తక్కువసేపు చేస్తూ రోజు రోజుకీ క్రమేపీ సమయం పెంచుకుంటూ వెళ్లాలి. పూర్తిగా అలసిపోయేంత వరకూ చేయరాదు. వ్యాయామం తర్వాత శరీరం తేలికగా అనిపించాలి గానీ నిస్సత్తువ ఆవరించకూడదు.

- ఒకే భంగిమలో ఎక్కువసేపు ఉండరాదు. తరచుగా మారుస్తుండాలి. చాలాసేపు కూచొని పనిచేయాల్సి వస్తే ప్రతి గంటకు లేచి నాలుగు అడుగులు వెయ్యటం మంచిది. దీంతో వెన్నెముక, కీళ్లపై ఒత్తిడి తగ్గుతుంది.
- బరువు పెరిగిన తర్వాత తగ్గించుకునే తంటాల కన్నా ముందే పెరగకుండా చూసుకోవటం మేలు.
- ప్యాంటు వెనక జేబులో మందపాటి పర్సులు, కాగితాల బొత్తులు పెట్టుకోరాదు. దీనివల్ల భంగిమ కుదరక నొప్పులు మొదలవుతాయి.
- బరువైన బ్యాగుల వంటివి ఎప్పుడూ ఒక భుజమ్మీదే మొయ్యకూడదు. తరచుగా మారుస్తూ ఉండాలి. అలాగే పిల్లలను ఎత్తుకునేప్పుడు కూడా!
- నొప్పి నివారిణి మాత్రల వంటివి ఎవరికి వారే వారం కన్నా ఎక్కువ కాలం వాడకూడదు. వైద్యసహాయం తీసుకోవాలి.
- విశ్రాంతి తీసుకోవటమంటే ఆఫీసులు మానేసి కుర్చీలో కూర్చుని గంటల తరబడి టీవీ చూడటం, ఇంటి దగ్గరే డెస్కు పనులు చెయ్యటం కాదు. దానివల్లా వెన్నెముక మీద చాలా భారం పడుతుంది. విశ్రాంతిగా పడుకోవాలి.

## శాక ప్రొటీన్!

**వయసు, బరువు, శారీరక శ్రమను బట్టి మనకు ప్రొటీన్ అవసరం ఆధారపడి ఉంటుంది. సాధారణంగా కిలో శరీర బరువుకు రోజుకు సుమారు ఒక గ్రాము ప్రొటీన్ కావాలి. అంటే 60 కిలోల బరువు గలవారికి రోజుకు 60 గ్రాముల ప్రొటీన్ అవసరమన్నమాట.**



వయసు, బరువు, శారీరక శ్రమను బట్టి మనకు ప్రొటీన్ అవసరం ఆధారపడి ఉంటుంది. సాధారణంగా కిలో శరీర బరువుకు రోజుకు సుమారు ఒక గ్రాము ప్రొటీన్ కావాలి. అంటే 60 కిలోల బరువు గలవారికి రోజుకు 60 గ్రాముల ప్రొటీన్ అవసరమన్నమాట.

ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా ఇటీవల శాకాహారానికి ప్రాధాన్యం పెరుగుతోంది. అయితే దీంతో ప్రొటీన్ అంతగా లభించదని చాలామంది భావిస్తుంటారు. నిజానికి శాకాహారంలోనూ మంచి ప్రొటీన్ అందించే పదార్థాలు చాలానే ఉన్నాయి.

గింజపప్పులు (నట్స్): వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు నాణ్యమైన ప్రొటీన్ కూడా లభిస్తుంది. ఉదాహరణకు- 100 గ్రాముల బాదంతో 21 గ్రాముల ప్రొటీన్ అందుతుంది. అదే పిస్తాల్లో 20 గ్రాములు, జీడిపప్పులో 18 గ్రాములు, అక్రోట్లలో 15 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. మనకు విరివిగా అందుబాటులో ఉండే వేరుశనగలో ప్రతి వంద గ్రాములకు 25 గ్రాముల ప్రొటీన్ లభిస్తుంది. సాంకేతికంగా ఇది పప్పుల జాతికి చెందినదే అయినా చాలామంది నట్స్‌గానే భావిస్తారు.

**పప్పులు:** మనదగ్గర బొబ్బర్లు, శనగలు, కందులు, ఉలవలు, రాజ్మా వంటి 20 రకాలకు పైగా పప్పు దినుసులున్నాయి. ఇవి మంచి ప్రొటీన్ గనులు. ఉదాహరణకు- 100 గ్రాముల శనగలతో 20 గ్రాముల ప్రొటీన్ లభిస్తుంది.

**సోయా:** ఇది గొప్ప ప్రొటీన్ వనరు. సోయా గింజలు, సోయా చిక్కుడులో 40% వరకు ప్రొటీన్ ఉంటుంది. సోయా పొడితో చేసే నగెట్స్, సోయా పాలతో చేసే టోఫు సైతం మంచి ప్రొటీన్ కలిగుంటాయి. సోయా నగెట్స్ చవక కూడా.

**కూరగాయలు:** ప్రొటీన్ విషయంలో కొన్నిరకాల కూరగాయలూ మంచివే. ప్రతి 100 గ్రాముల బ్రోకలీలో సుమారు 3 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఉడికిస్తే దీని మోతాదు మరింత పెరుగుతుంది. పుట్టగొడుగులతో సుమారు 4 గ్రాములు, పచ్చి బటానీలతో 5 గ్రాములు, పాలకూరతో 3 గ్రాములు లభిస్తుంది.

**నిండు గింజ ధాన్యాలు:** తవుడుతో కూడిన నిండు గింజ ధాన్యాలూ మేలే. ప్రతి 100 గ్రాముల దంపుడు బియ్యంలో దాదాపు 3 గ్రాములు, గోధుమలో 13 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఇక క్వినోవాతో 4 గ్రాములు, ఓట్స్‌తో 13 గ్రాముల ప్రొటీన్ లభిస్తుంది.

## చద్దన్నం ఆరోగ్యం మూట

రాత్రిపూట అన్నం మిగిలింది. అందులో నీళ్లు పోసో లేదా పాలు పోసి తోడు పెట్టో చద్దన్నం చేసుకోవటం పరిపాటే. మర్నాడు ఉల్లిపాయో, పచ్చిమిర్చో నంజుకొని తింటే అల్పాహారం పూర్తవుతుంది. రాత్రిపూట అన్నం మిగిలింది. అందులో నీళ్లు పోసో లేదా పాలు పోసి తోడు పెట్టో చద్దన్నం చేసుకోవటం పరిపాటే. మర్నాడు ఉల్లిపాయో, పచ్చిమిర్చో నంజుకొని తింటే అల్పాహారం పూర్తవుతుంది. మిగిలిన అన్నాన్ని చాలామంది మర్నాడు పోపన్నంగా చేసుకొని తినటమూ తెలిసిందే. పోపులో పల్లీలు, సెనగల వంటివి చేర్చితే ప్రొటీన్ కూడా లభిస్తుంది. రాత్రి చపాతీలను ఉదయం తిరిగి వేడి చేసో లేదూ టీ, కాఫీ, పాలలో ముంచుకునో తింటుంటాం. ఇది ఆహారం వృథా కాకుండా చూసుకోవటానికే కాదు, ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. పేగులు ఆరోగ్యంగా ఉండటానికి, రక్తంలో గ్లూకోజు మోతాదుల నియంత్రణకు, చివరికి బరువు తగ్గటానికీ తోడ్పడుతుంది. వండాక కొద్ది గంటల సేపు చల్లారిన లేదా ఫ్రిజ్‌లో పెట్టి చల్లారిన తర్వాత అన్నం, చపాతీల వంటి వాటిల్లోని సరళ పిండి పదార్థం సంక్లిష్టంగా, కఠినంగా (రెసిస్టెన్స్ స్టార్చ్) మారటమే దీనికి కారణం. మన శరీరానికి అవసరమైన మూడు స్థూల పోషకాల్లో పిండి పదార్థం ఒకటి. గ్లూకోజు రూపంలో శక్తిని అందించేది ఇదే. పిండి పదార్థాలను సరళ, సంక్లిష్ట అని రెండు రకాలుగా విభజించుకోవచ్చు. సరళ పిండి పదార్థాల నిర్మాణం తేలికగా ఉంటుంది. ఇవి త్వరగా జీర్ణమవుతాయి. తిన్న వెంటనే రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరుగుతాయి. పాలిష్ పట్టిన తెల్ల బియ్యం, పొట్టు తీసిన గోధుమ పిండితో చేసే బ్రెడ్డు వంటివి వీటి కోవలోకి వస్తాయి. అదే సంక్లిష్ట పిండి పదార్థాల నిర్మాణం కఠినంగా ఉంటుంది. వీటిని జీర్ణం చేసుకోవటానికి శరీరానికి ఎక్కువ శక్తి అవసరం. ఇవి ఆలస్యంగా జీర్ణమవుతాయి కాబట్టి రక్తంలో గ్లూకోజు మోతాదులూ నెమ్మదిగా పెరుగుతాయి. దంపుడు బియ్యం, చిక్కుళ్లు, పొట్టు తీయని గోధుమ బ్రెడ్డు లేదా పాస్తా, పప్పులు, జీడిపప్పు, అరటికాయ, ఓట్స్ వంటివి సంక్లిష్ట పిండి పదార్థాలకు ఉదాహరణలు. అయితే ఎక్కువ పిండి పదార్థం గల అన్నం, చపాతీ, పాస్తా, బంగాళాదుంప వంటివి వండిన తర్వాత చల్లార్చితే వాటిల్లోని సరళ పిండి పదార్థం కఠినంగా మారటం విశేషం. దాదాపు 50% పిండి పదార్థం కఠినంగా మారుతున్నట్టు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అంటే సంక్లిష్ట పిండి పదార్థం విషయంలో క్యారట్ వంటి వాటితో సమాన స్థాయికి చేరుతోందన్నమాట.

## శ్రీరాఘవేంద్రనగర్‌లో సమస్యలు పరిష్కరించాలి..

**శ్రీరాఘవేంద్రనగర్‌కాలనీ అధ్యక్షుడు పిన్నింటి ప్రకాష్‌రావు..**




మే 20(అక్షరం న్యూస్): గ్రేటర్ మున్సిపల్ పరిధిలోని పైడిపల్లి 3వ డివిజన్ శ్రీరాఘవేంద్ర నగర్ నందు ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆ కాలనీ అధ్యక్షుడు పిన్నింటి ప్రకాష్‌రావు కోరారు. మంగళవారం హనుమకొండ ప్రెస్క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 10 రోడ్లు కలిగిన ఈ కాలనీలో కేవలం రోడ్ నెం-2 మాత్రమే సిసి రోడ్డు వేయడం జరిగిందని, డ్రైనేజీ లేకపోవడం వలన ఇళ్లలో నీరు రోడ్లపై చేరి మురికి గుంటలుగా ఏర్పడి దోమలు తోపాటు ఇతర కీటకాలు గుంటలలో చేరి కాలనీ వాసులు అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు. మిగిలిన 9 రోడ్లు వర్షాకాలంలో లోతట్టు ప్రాంతం కావడంతో నీరు గుంటలుగా ఏర్పడి వాహనదారులతోపాటు పాదాచారులకు కూడా తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పలుమార్లు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఈ సమావేశంలో కాలనీ ఉపాధ్యక్షులు మామిడిపల్లి చిరంజీవి, ఆంజనేయులు, తిరువూరు దేవిప్రసాద్, రాయబారపు రాములు, శాతరాజు నర్సింగరావు, శ్రీరామోజు మహేందర్ పాల్గొన్నారు.

## ఊరటనిచ్చే శాంతివచనం కావాలి !

తిరుమల,మే20 అక్షరం న్యూస్)

బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది

ఆర్ద్రమైన సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి- ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి.సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది.అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది- అహం తప్ప! సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే- మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి.

## భారీ వర్షాలతో అధికారుల అప్రమత్తం

**కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాట్లు: కలెక్టర్**

విజయవాడ,మే20(అక్షరం న్యూస్)

రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయ తదితర శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా 9154 970 454 నంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశామని.. ప్రజలు తమకు ఎలాంటి ఇబ్బంది కలిగినా ఈ నంబరులో సంప్రదించి, సమాచారమివ్వాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా, సరఫరాలో ఆటంకం లేకుండా పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటు-లో ఉండి, నిరంతరం పరిస్థితిని సమీక్షించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా.. రోడ్లపై నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు అవసరమైన సిబ్బంది, ఇంజిన్లను సిద్ధం చేసినట్లు- తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా చెట్లు- కూలితే వెంటనే తొలగించేలా ఆదేశాలిచ్చామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని.. చెట్ల కింద నిలుచోవడం వంటివి చేయొద్దని, వాహనాలను భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని, వర్షాలు పడే సమయంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సహాయక చర్యలు అవసరమైనా చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు- వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంటల రక్షణకు సంబంధించి తగు సూచనలు చేయాలన్నారు. ఒకవేళ విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే పునరుద్ధరించి, సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

## ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల చర్చలు

**ఉద్యమ కార్యాచరన వాయిదా**


అమరావతి,మే20(అక్షరం న్యూస్)

ఉపాధ్యాయ సంఘాలతో ఏపీ ప్రభుత్వ చర్చలు ఫలించాయి. దీంతో ఉద్యమ కార్యాచరణను ఉద్యోగ సంఘాలు తాత్కాలికంగా వాయిదా వేసుకున్నాయి. సమాంతర మాధ్యమం విషయంలో మాత్రం మంత్రి నారా లోకేష్‌తో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోనున్నారు. మంగళవారం ఉపాధ్యాయ సంఘాలతో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సచివాలయంలో చర్చించారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక తరఫున చర్చలు ఫలించినట్లు వారు ప్రకటించారు. ఎస్‌జీటీలకు మాన్యువల్ పద్ధతిలో బదిలీలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఒప్పుకుందని చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో 49 దాటిన తరువాత 2వసెక్షన్ ఏర్పాటు చేసేందుకు సర్కార్ అంగీకరించింది. ఫౌండేషన్ పాఠశాలల్లో 20 రోల్ దాటిన తరువాత 2వ పోస్టు ఇస్తామని.. ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు విడిగా నిర్వహిస్తామని కూడా ప్రభుత్వం అంగీకారం తెలిపింది. అలాగే వర్క్ లోడ్ ఎక్కువయ్యే సందర్భంలో వర్క్ లోడ్ ఉన్న సబ్జెక్టులకు అవసరం మేరకు అకడమిక్ ఇన్ స్ట్రక్టర్, సర్‌ప్లస్ ఉపాధ్యాయులను సర్దుబాటు- చేయడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది.

# ట్రంప్ తీరుతో ఆర్థికరంగంపై ప్రభావం !

హైదరాబాద్,మే 20( అక్షరం న్యూస్))

దేశీయంగా వృద్ధి తగ్గడం మారకంపై తీవ్రంగా పడుతోంది. అయమెనికా దూకుడు విధానాలు, భారత్ లక్ష్యంగా విపరీతంగా టారిఫ్‌లు విధించడంతో అంతర్ఆజతీయంగా భారత్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. మనెగుమతలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా తీరు భారత్కు పరీక్షా మారింది. చైనా ఎదురుదాడితో కొంత మేరకు దిగి వచ్చిన ట్రంప్ భారత్ విషయంలో మంకుపట్టుతో ఉన్నారు. మరీ ముఖ్యంగా ఇటీవలి పాక్‌తో కాల్పుల తరవాత ట్రంప్ తీరులో మార్పు మరీ విపరీతంగా ఉంది. రోణ రంగంలో భారత్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. భారత్‌ను ఇరుకున పెట్టే చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు వ్యతిరేక నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. ఈ క్రమంలో రోజురోజుకు రూపాయి విలువ పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మన ఆర్థిక వ్యవస్థ బలంగా లేదనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. గత కొన్ని మాసాలుగా రూపాయి పతనం వల్ల దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అలాగే విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం పడుతోంది. రూపాయిని నిలబెట్టే చర్యలేవీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. దీంతో ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, పేదలకు శరాఘాతంగా పరిణమిస్తోంది. డాలర్‌కు రూ.85.50 మధ్య మారకపు రేటు కొనసాగుతోంది. తాజాగా 86కు చేరువలో ఉంది.రిజర్వుబ్యాంక్ దగ్గర ఉన్న విదేశీ మారక నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినప్పటికీ, రూపాయి విలువ పతనం ఆగడంలేదు. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. అలాగే జిఎస్టీ పోటుతో దేశీయంగా ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. దీనిని తగ్గించాలన్న



డిమాండ్‌ను పట్టించు కోవడం లేదు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేయడం లేదు. రూపాయి విలువ డాలర్÷-తో పోల్చుకున్నప్పుడు అతి తక్కువకు పడిపోయింది. విదేశీ మారకద్రవ్యాన్ని వివిధ కరెన్సీలలో దాచుకుంటారు. ఆ విధంగా కొంత యూరోల రూపంలో దాచినది ఉంది. యూరో విలువ కూడా డాలర్ తో పోల్చినప్పుడు తగ్గింది. ఆ విధంగా కూడా మన విదేశీ కరెన్సీ నిల్వల విలువ డాలర్‌తో పోల్చి నప్పుడు తగ్గింది. రూపాయి విలువ పడిపోకుండా నిలబెట్టడానికి ఆర్‌బిఐ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయినా కూడా రూపాయి విలువ పడిపోతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది సామాన్యులకు భారంగా మారింది. దేశీయంగా కఠినచర్యలు తీసుకుంటే ఈ దుస్థితిరాదు. రూపాయి విలువ పడిపోవడం కారణంగా పెట్రో దిగుమతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. దాని వలన పెట్రోలు డీజిల, వంటగ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఈ ద్రవ్యోల్బణం విదేశీ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి విలువ పతనం అన్న చక్ర భ్రమణం సాగుతోంది.

రూపాయి విలువ పడిపోవడం కారణంగా మన దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమనే ప్రహసనం చివరికు ప్రజల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశీ విద్య మరింత భారం అవుతోంది. విదేశీ ప్రయాణాలు కూడా భారంగా మారుతున్నాయి.

మొత్తంగా రూపాయి విలువ పడిపోవడం అనేది ప్రజల మీద మరింత పెద్ద దాడిగా పరిణమిస్తుంది. ఒకవేళ ఏదైనా తాత్కాలిక పరిణామం కారణంగా రూపాయి విలువ పడిపోతే, తిరిగి కొద్దికాలంలోనే మళ్ళీ కోలుకుని పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం రూపాయి విలువ పతనానికి కారణాలు వ్యవస్థీకృతమైనవిగా భావించాలి. విదేశీ చెల్లింపుల లోటు పెరిగిపోడానికి కారణం విదేశీ వ్యాపారంలో ఎగుమతులకన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉండడం అని గుర్తించాలి. మన ఎగుమతులు పెరుగుతున్న వేగంతో పోల్చినప్పుడు దిగుమ మరోవైపు దిగుతులు ఇంకా వేగంగా పెరిగి పోతున్నాయి. అయితే దీనిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప రూపాయి బలోపేతనాకి తీసుకుంటున్న చర్యలు కానరావడం లేదు.

గత ఆర్థిక సంవత్సరం 2024-25 జనవరి- మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 6.9 శాతంగా నమోదు కావొచ్చని ఇక్రా అంచనా వేసింది. 2024-25 మొత్తం మీద వృద్ధి 6.3 శాతంగా ఉండనుందని పేర్కొంది. ఫిబ్రవరిలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) అంచనా వేసిన 6.5 శాతం కంటే ఇది తక్కువ. జూన్, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.5 శాతం, 5.6 శాతం, 6.2 శాతంగా నమోదైంది. 2024-25లో ఎన్ఎస్ఓ వృద్ధి అంచనా 6.5 శాతాన్ని అందుకోవాలంటే, నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంది. మే 30న 2024-25 నాలుగో త్రైమాసికంతో పాటు- పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీ గణాంకాలను ఎన్ఎస్ఓ ప్రకటించనుంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో వృద్ధి గణాంకాల్లో సవరింపులు ఉంటే తప్పా, వృద్ధి 6.3 శాతానికి పడిపోనుంది. 2023-24లో జీడీపీ వృద్ధి 9.2 శాతంగా నమోదైంది. నాలుగో త్రైమాసికంలో ప్రైవేట్ వినియోగం, పెట్టు-బడుల ధోరణులు సరిగ్గా లేవని, టారిఫ్ సంబంధిత అనిశ్చితులు ఇందుకు తోడయ్యాయని ఆర్థికవేత్తలు తెలిపారు.

# భారత మామిడి ఎగుమతులపై ఆంక్షలు

**డాక్యుమెంటేషన్ లోపాలతో తిరస్కరణ**

**భారీగా నష్టపోనున్న ఎగుమతిదారులు**

న్యూఢిల్లీ,మే20 అక్షరం న్యూస్)

: భారత మామిడి ఎగుమతులపై అమెరికా వ్యవహరిస్తుగ్న తీరు కారణంగా భారీగా నష్టాలు కలుగబోతున్నాయి. అమెరికాలోని లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా వివిధ విమానాశ్రయాలకు భారత్ నుంచి 15 కంటైనర్లలో మామిడి షిప్‌మెంట్లు వెళ్లాయి. డాక్యుమెంటేషన్ లోపాల పేరుతో అమెరికా అధికారులు ఎగుమతైన ఆ మామిడి పండ్లను తిరస్కరించారు. అమెరికా నిర్ణయం మామిడిపండ్ల ఎగుమతిదారులను తీవ్ర షాక్‌కు గురి చేసింది. ఆ మామిడిపండ్లను తిరిగి భారత్‌కు తీసుకొచ్చినా అది తీవ్ర ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పాడైపోయే అవకాశం ఎక్కువే. దీంతో ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్న చాలా మంది ఎగుమతిదారులు మామిడి సరకును అమెరికాలోనే పడేయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచంలోనే మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉన్నది. అమెరికా.. భారత్‌కు ప్రధాన దిగుమతిదారుగా ఉన్నది. ఇంత పెద్ద మొత్తంలో భారత్ నుంచి ఎగుమతి అయిన మామిడిపండ్లను సరైన డాక్యుమెంటేషన్ లేదనే కారణంతో అమెరికా తిరస్కరించటం చర్చనీయాంశంగా మారింది. అమెరికా చర్యతో ఐదు లక్షల డాలర్ల అంటే రూ.4.27 కోట్ల నష్టాన్ని ఎగుమతి దారులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఈనెల 8, 9 తేదీలలో.. అమెరికాకు ఎగుమతి అయ్యే ఈ మామిడి పండ్లు ముంబయిలో ఇర్రేడియేషన్ పక్రియకు వెళ్లాయి. అమెరికాకు ఎగుమతి కావాలంటే ఈ పక్రియ తప్పనిసరి. మామిడిలో తెగుళ్లు తొలగించటానికి, అవి ఎక్కువ కాలం ఉండటానికి పండ్లను నియంత్రిత ఇర్రేడియేషన్‌కు పంపుతారు. ఈ పక్రియ జరిగినప్పటికీ.. అక్కడి అమెరికా అధికారులు మాత్రం డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లను కారణంగా చూపెడుతూ ఎగుమతిని తిరస్కరించారు. ముఖ్యంగా, పీపీక్యూ 203 ఫారంలో తప్పులు దొర్లాయని చెప్పారు. పీపీక్యూ 203 ఫారం సరిగ్గా జారీ చేయని కారణంగా సరకును తిరస్కరించినట్టు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తెలిపింది. సరకును వెనక్కి పంపటమో, ధ్వంసం చేయటమో చేయాలని చెప్పింది. వెనక్కి పంపేందుకు అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం భరించదని అమెరికా వ్యవసాయ విభాగం స్పష్టం చేసినట్టు వ్యాపారులు తెలిపారు. ముంబయిలోని ఇర్రేడియేషన్ కేంద్రంలో యుఎస్‌డిఎ ప్రతినిధి పర్యవేక్షణలో ఈ పక్రియ జరుగుతుందని వారు అన్నారు. అమెరికాకు మామిడి పండ్ల ఎగుమతికి అవసరమైన పిపిక్యూ203 ఫారమ్‌ను ఆ ప్రతినిధే ధ్రువీకరించాలి. ఇర్రేడియేషన్ కేంద్రంలో జరిగిన పొరపాట్లకు మేము నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఎగుమతిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇర్రేడియేషన్‌కు సంబంధించిన నిబంధనలు పాటించలేదని అమెరికా అధికారులు చెప్తున్నదానిలో వాస్తవం లేదని ఒక వ్యాపారి తెలిపాడు. పక్రియ పూర్తయ్యాకే పిపిక్యూ203 ఫారమ్ ఇచ్చారనీ, యూఎస్‌డీఏ అధికారి జారీ చేసిన ఆ ఫారమ్ లేకుండా ముంబయి ఎయిర్‌పోర్టులో మామిడి పండ్లను విమానంలోకి ఎక్కించటానికి కూడా అనుమతించరని వివరించాడు.

# దిద్దుబాటు చర్యలల్లో బీజింగ్

**ఖర్చులు తగ్గించుకోవాలని నేతలకు సూచన**

బీజింగ్,మే20అక్షరం న్యూస్)

అమెరికాతో టారిఫ్ యుద్ధం తరవాత పరిస్థితుల్లో కొంత ప్రతికూల వాతావరణం ఏర్పడడంతో చైనా దిద్దుబాటు చర్యలకు దిగింది. దేశీయంగా ఖర్చులను తగ్గించుకునే పనిల పడింది. ఈ క్రమంలో మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులోభాగంగా ప్రభుత్వంలోని అధికారులు ఖర్చులు తగ్గించుకోవాలని చైనా ప్రభుత్వం ఆదేశించింది. ప్రయాణాలు, మద్యం, సిగరెట్ ఖర్చులు తగ్గించుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని పేర్కొంది. ఈమేరకు అక్కడి అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు జిన్‌పింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. అందులోభాగంగా అక్కడి ప్రభుత్వ అధికారులతో పాటు-, అధికార పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం ప్రయాణాలు, మద్యం, సిగరెట్, ఆహారం, కార్యాలయాల



అద్దెలు వంటివి తగ్గించుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ వనరులను ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరింది. దుబారాను తగ్గించాలని పేర్కొంది. ఈ దుబారా ఖర్చులు చేయడాన్ని సిగ్గుచేటు చర్యగా ప్రభుత్వం అభివర్ణించింది. ఇటీవల కాలంలో స్థిరాస్తి విక్రయాలకు సంబంధించిన ఆదాయం విషయంలో చైనా నష్టాలను చూస్తోంది. అంతేకాక స్థానిక ప్రభుత్వాలపై అప్పుల భారం కూడా పెరిగిపోయింది. ఈ క్రమంలో అధికారులు చేసే ఖర్చులతో ఒత్తిడి పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికవృద్ధిని మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. అందులోభాగంగా అక్కడి అధికారులను ఖర్చులు తగ్గించుకోవాలని ఆదేశించింది.

## వార్-2 గ్లింప్స్ విడుదల




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్ మూవీ 'వార్ 2'లో నటిస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఎన్టీఆర్ మొదటిసారి బాలీవుడ్ సినిమాలో నటించనుండటంతో ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వచ్చిన వార్ సినిమాలో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కలిసి నటించారు. ఈ రెండో భాగంగా తారక్ హృతిక్ తలపడనున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా వరకు పూర్తయ్యిందని తెలుస్తుంది.

తాజాగా ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వార్ 2 గ్లింప్స్ ను విడుదల చేశారు. ఈ మూవీ అప్ డేట్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఎన్టీఆర్ కు బర్త్ డే విషెస్ తెలుపుతూ.. అదిరిపోయే వీడియోను విడుదల చేశారు. మొత్తనికి ఆగస్ట్ 14 న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# ఎల్లమ్మ కోసం వేణు అష్టకష్టాలు

ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన 'బలగం' సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. చిన్న పెద్ద తేడా లేకుండా పలేటూరు నుంచి బస్సులు కట్టుకొని వచ్చి మరీ ఈ మూవీని చూశారు ప్రేక్షకులు. మొత్తానికి ఇప్పటివరకు కమెడియన్‌గా ఉన్న వేణు.. మొదటి సినిమాతోనే ఒక ప్రత్యేక స్థానం నమ్మకం సంపాదించుకున్నాడు. దీంతో వేణు దర్శకుడిగా బిజీ అవుతాడని, బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ..ఆయన 'ఎల్లమ్మ' అనే సినిమాను చేయాలనే సంకల్పంతో గత ఏడాది కాలంగా అదే స్క్రిప్ట్‌త్రో హీరోల చుట్టూ తిరుగుతున్నట్లు- తెలుస్తోంది. ముందుగా ఈ కథను నానికి వినిపించాడని, ఆయన ఆసక్తి చూపించినప్పటికి ఫైనల్ వర్షన్ నచ్చక పోవడంతో సున్నితంగా తిరస్కరించారట. దాంతో ఈ కథ తో శర్వానంద్ వద్దకు వేణు వేళ్లారట. ఆయన సైతం తిరస్కరించారని తెలుస్తోంది. హనుమాన్ హీరో తేజ సజ్జా ఆసక్తి చూపించినా, ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఇప్పట్లో చేయలేను అన్నారట. దీంతో ఫైనల్‌గా నితిన్ వద్దకు చేరుకుంది. ఆయన పూర్తి కథ విన్న తర్వాత ఓకే అన్నారు, త్వరలోనే ఒప్పందాలు సైతం పూర్తి అవ్వబోతున్నాయట. ఇందులో భాగంగా తాజాగా వేణు ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ ఇచ్చారు.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 'ఎల్లమ్మ' అంటూ స్క్రిప్ట్ బుక్ పట్టుకుని పిక్ షేర్ చేశాడు వేణు. మొత్తానికి గట్టిగా ప్లాన్ చేశాడు. రెండో సినిమా కూడా భారీ విజయం సాధించేలా ఉంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ ఈ సినిమాను తన బ్యానర్‌లో నిర్మిస్తున్నారు.



## కీరవాణిని సన్మానించిన పవన్ కళ్యాణ్




మన మూలాల నుంచి పుట్టిన వ్యక్తి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం అదృష్టంగా భావిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం, అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ అన్నారు. ఆయన కీలక పాత్రలో నటించిన హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' క్రిష్ జాగర్లమూడి, ఏఎం జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కీరవాణి స్వరాలు సమకూర్చారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కీరవాణి స్టూడియోను సందర్శించిన పవన్ కల్యాణ్ ఆయనను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. 'హరిహర వీరమల్లు' కోసం కీరవాణి చేసిన 'సలసల' పాటను 50 సార్లు విన్నా. పౌరుషం తగ్గితే సలసల పాట వింటే పౌరుషం వస్తుందని అన్నారు. తన జీవితాన్ని ప్రభావితం చేసిన అంశాలను కథలుగా మలిచి రాసిన పుస్తకాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కు కీరవాణి బహుమతిగా అందించారు. 'మీరు అందుకున్న ఆస్కార్ ఎక్కడ ఉంది' అంటూ ఆప్యాయంగా పవన్ అడగటంతో కీరవాణి తన గదిలోకి వెళ్లి తీసుకొచ్చి మరీ చూపించారు. ఆ అవార్డును పవన్ కల్యాణ్ తన చేతుల మీదుగా మరోసారి కీరవాణికి అందించారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణసంస్థ విడుదల చేసింది. ఏఎం రత్నం నిర్మాతగా వ్యవహరించిన 'హరి హర వీరమల్లు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. నిధి అగర్వాల్ కథానాయిక. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.





# పట్టాలకెక్కిన తేజా సజ్జా మిరాయ్ మూవీ




హనుమాన్ సినిమాతో హీరోగా తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. దెబ్బకు మూడు వందల కోట్ల క్లబ్ లో జాయిన్ అయిపోయాడు. అయితే హనుమాన్ వచ్చి ఏడాది దాటిపోయింది. కానీ ఇంకో కొత్త మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకు రాలేకపోతున్నాడు. గత ఏడాది తేజ సజ్జా 'మిరాయ్' అనే ప్రాజెక్టుని ప్రకటించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ యాక్షన్-అడ్వెంచర్ లో, తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నాడు.

ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రస్టింగ్ అప్ డేట్ ఒకటి బయటకు వచ్చింది. నిర్మాత ముంబైలోని చారిత్రాత్మక గుహలలో సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ను ప్రారంభించాడు. తేజ సజ్జా తో పాటు-, కొంతమంది ప్రధాన పాత్రలు కూడా ఈ షెడ్యూల్ లో పాల్గొనబోతున్నారు. ఆగస్టులో విడుదల డేట్ అనుకోగా ఆ గడువుకు చేరుకోవడానికి సినిమాకు సంబంధించిన పనులు.. షెడ్యూల్ ప్రకారం స్పీడ్ గానే జరుగుతున్నాయి. ఇక రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ప్రతినాయకుడిగా, రితికా నాయక్ కథానాయికగా నటించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2డి మరియు 3డి ఫార్మాట్లలో గ్రాండ్ గా విడుదల అవుతుంది.

# కన్నప్ప చరిత్ర తెలియని వారే తప్పు పడతారా ?


### మూవీ ప్రమోషన్‌లో మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు




నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న విష్ణు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కన్నప్ప సినిమా ఎలా ఉంటుందో తెలియకుండానే కొంతమంది ఇందులోని సన్నివేశాలను తప్పుపడుతూ సెన్సార్ బోర్డ్‌కు లెటర్లు రాశారు. అది తెలిసి వాళ్లకు మన చరిత్ర గురించి తెలియదని నవ్వుకున్నాను. శ్రీకాళహస్తి లోని అర్చకులందరికీ 'కన్నప్ప'ను చూపించాం. ఏమైనా పొరపాట్లు- ఉంటే చెప్పమని అడిగాం. ఇందులో ఒక్క ఫ్రేమ్ కూడా మార్చొద్దని వారు అన్నారు. 'భక్తి అంటే ఏంటో ఇందులో చూపించారుని ప్రశంసించారు. అదే నా బలం. ఈ చిత్రం కోసం అనుకున్న దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టాను. ఎంత అనేది మాత్రం చెప్పను. ఇటీవల ఎదురైన పరిస్థితుల వల్ల నేను బాధ పడ్డాను. బాధ అనేది చిన్న పదం అవుతుంది. ప్రస్తుతం నేను దేని గురించి ఆలోచించడం లేదు. మా నాన్న సంతోషంగా ఉండాలి. ఆయన పడిన కష్టానికి నేను ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా ఫర్వాలేదు. కానీ.. ఆయనకు చెడ్డపేరు తీసుకురాకుడదు. అదే నా తపన. నేను ఇప్పుడు పూర్తిగా శివ భక్తుడిగా మారిపోయాను. ఆయన ధ్యానం చేసుకుంటున్నా కాబట్టి పాజిటివ్‌గా ఉండగలుగుతున్నాను. నేను, ప్రభాస్ చాలా క్లోజ్. అతడు ఎంత గొప్ప నటుడో అతడికి కూడా తెలియదు. ప్రభాస్‌లా చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ ప్రారంభంలో అందరూ సింపుల్‌గానే ఉంటారు. కానీ.. ఇంతపెద్ద స్టార్‌గా ఎదిగాక కూడా అలానే ఉండడం అతని గొప్పతనం. మేము ఎప్పటికీ సోదరులమే. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనం కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరుకుంటున్నాడు. అందుకే ఎన్ని జన్మలకైనా అతడికి రుణపడి ఉంటాను. ఈ కథ కోసం ఎంతోమంది సాయం చేశారు. విజయేంద్రప్రసాద్ సలహాలు కూడా తీసుకున్నాను. మోహన్‌లాల్ పాత్ర అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది. 'కన్నప్ప' భారీ స్థాయిలో విడుదల కానుంది. 2000లకు పైగా థియేటర్‌లలో దీన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ స్థాయిలో విడుదల అవుతున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఈ విషయంలో ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్‌లకు థాంక్స్ చెప్పాలి. ఒక నటుడిగా మంచి పేరు సొంతం చేసుకోవాలన్నదే నా కోరిక అన్నారు.

# రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో రీతూవర్మ దేవిక అండ్ డానీ వెబ్ సీరిస్

యంగ్ హీరోయిన్ మన తెలుగు

అమ్మాయి రీతూ వర్మ తన అందం, అభినయంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. స్కిన్ షో కి దూరంగా కథకు ప్రాధాన్యమున్న పాత్రలే చేస్తూ దూసుకెళ్తున్నారు రీతూ. రీసెంట్‌గా త్రినాథరావు నక్కిన దర్శకత్వంతో సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కిన 'మజాకా' మూవీ తో విజయం సాధించింది. ఇక ఇదే హిట్ జోష్‌లో రీతూ ప్రజంట్ 'దేవిక అండ్ డానీ' అనే రొమాంటిక్ అండ్ థ్రిలింగ్ వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఈ మధ్యకాలంలో థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను చూడాటానికి ప్రేక్షకులు బాగా ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే రెటింగ్‌లో కూడా థ్రిలింగ్ చిత్రాలు ముందు స్థానంలో ఉంటున్నాయి. ఇందులో భాగంగా రీతు వర్మ నటిస్తున్న ఈ 'దేవిక అండ్ డానీ' అనే థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను జాయ్ ఫిల్మ్ ఈ సిరీస్ నిర్మించగా.. రీతు తో పాటుగా శివ కందుకూరి, సూర్య వశిష్ట, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ ఎంతో ఆకట్టుకోగా తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిప ట్రైలర్ విడుదల చేశారు.ఇందులో రీతు వర్మ

టీచర్ రోల్ లో డిఫరెంట్‌గా ఉండబోతున్నట్లు- తెలుస్తోంది. మొదట్లో కామెడీ నడిచి ఒక్కసారిగా వైలెన్స్ మొదలైంది.కానీ ఎక్కడ కూడా స్టోరీ లీక్ అవ్వకుండా ట్రైలర్ ను బాగా కట్ చేశారు. మొత్తానికి రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. కాగా ఈ చిత్రం జూన్ 6 నుంచి డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది.

# దిగ్వేష్ రాఠీకి జరిమానా.. నిషేధం!

ఇకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన %ుూా% 2025 61వ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ, దిగ్వేశ్ సింగ్ రాఠీ మధ్య వివాదం నెలకొంది. ఇద్దరు ఆటగాళ్లు నోటికి పని చెప్పారు. అంపైర్లు, జట్ల తోటి ఆటగాళ్ళు వారిని ఆపకపోతే పరిస్థితి ఇంకా దిగజారేది. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ 8వ ఓవర్ మూడవ బంతికి సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్ శర్మను ఔట్ చేశాడు. తర్వాత తన నోట్‌బుక్ సెలబ్రేషన్ చేయడంతో గొడవ మొదలైంది. పేపర్లో రాసిపెట్టాను, ఇక నువ్వు వెళ్లిపో అన్నట్లు బౌలర్ దిగ్వేష్ చేసిన చర్యతో అభిషేక్ శర్మకు కోపం వచ్చింది. దాంతో ఇరువురి మధ్య హీటింగ్ వాగ్వాదం జరిగింది. అయితే ఇద్దరు ఆటగాళ్లు ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించడంతో బీసీసీఐ చర్యలు చేపట్టింది. దిగ్వేశ్‌కు ఇంతకు ముందు ఎవరికీ ఇవ్వని విధంగా శిక్ష విధించి షాకిచ్చింది.

లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఇకానా క్రికెట్ స్టేడియంలో సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ నియమావళిని ఉల్లంఘించాడు. అందుకుగానూ అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించాం" అని తెలిపింది. ఓ మ్యాచ్ సైతం నిషేధం విధించింది. 2025లో 2.5వ చాప్టర్ కింద బౌలర్ దిగ్వేశ్ రాఠీ చేసిన మూడవ లెవెల్ 1 నేరం. అతను 2 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. ఇంతకు ముందు 3 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. 01 ఏప్రిల్, 2025న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒక డిమెరిట్ పాయింట్, 04 ఏప్రిల్, 2025న ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 2 డిమెరిట్ పాయింట్లు అతడి ఖాతాలో ఉన్నాయి. ఒకే సీజన్‌లో స్పిన్నర్ దిగ్వేశ్ రాఠీ ఖాతాలో 5 డిమెరిట్ పాయింట్లు ఉన్నాయి. దాంతో లక్నో స్పిన్నర్ దిగ్వేశ్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించారు. దిగ్వేశ్ రాఠీ లక్నో సూపర్ జెయింట్స్ అడనున్న నెక్ట్స్ మ్యాచ్‌లో అందుబాటులో ఉండడు. %ూా+% తరువాతి మ్యాచ్ మే 22, 2025న అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో ఆడనుంది. ఓ మ్యాచ్ నిషేధం కారణంగా దిగ్వేష్ ఆ మ్యాచ్ ఆడటం కుదరదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మపై కూడా చర్యలు తీసుకున్నారు. %ుూా% నియమావళిని ఉల్లంఘించినందుకు అభిషేక్‌కు మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. ఈ సీజన్‌లో 2.6వ చాప్టర్ కింద ఇది అభిషేక్ శర్మకు మొదటి లెవెల్ 1 తప్పిదం. దాంతో అతడి ఖాతాలో ఒక డిమెరిట్ పాయింట్ పడింది. లక్నోతో జరిగిన మ్యాచులో సన్‌రైజర్స్ ఘన విజయం సాధించింది. మరోవైపు %ూా=ు% విజయంతో లక్నో ప్లే ఆఫ్ అవకాశాలకు గండి కొట్టింది. దాంతో తాను ఇంటిదారి పడుతూ, అటు పంత్ సారథ్యంలోని లక్నోను సైతం లీగ్ స్టేజీకే పరిమితం చేసింది.

# నరేంద్ర మోడీ స్టేడియంలో ఫైనల్

ఐపీఎల్ 2025 ఫైనల్ వేదిక ఖరారు



ఐపీఎల్ 2025 లీగ్ స్టేజ్ దాదాపు ముగియవచ్చింది. మూడు జట్లు ప్లే ఆఫ్స్ చేరగా, మరో స్థానం కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్‌పోటీ పడుతున్నాయి. ఈ సమయంలో ఐపీఎల్ ఫైనల్ కు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌కు వేదికగా మారింది. జూన్ 3న జరగనున్న ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్‌ను అహ్మదాబాద్ మోదీ మోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.బీసీసీఐ మంగళవారం సుదీర్ఘంగా సమావేశం అయిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. చండీగఢ్ ముల్లాన్‌పూర్ స్టేడియంలో ఈ ఐపీఎల్ మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతాయి. ఐపీఎల్ 2025 మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్ మే 29న జరగనుంది. అయితే బెంగళూరులో భారీ వర్షాల కారణంగా వేదికను మార్చారు. మే 29న క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్ మ్యాచ్‌లకు ముల్లాన్‌పూర్ స్టేడియం వేదికగా మారింది. జూన్ 1న క్వాలిఫయర్ 2, జూన్ 3న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లకు అహ్మదాబాద్ లోని మోదీ స్టేడియం వేదికగా మారింది.. ఇటీవల ఐపీఎల్ తిరిగి ప్రారంభించిన తర్వాత మొత్తం 17 మ్యాచ్‌లు జరుగుతాయి.వర్షం కారణంగా మే 23న సన్‌రైజర్స్, ఆర్సీబీల మధ్య బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌ను లక్నోకు మార్చారు. మే 27న ఆర్సీబీ, లక్నో సూపర్ జెయింట్లు జట్లు లక్నో వేదికగా తలపడనున్నాయి. దాంతో %ూా=ు% మ్యాచ్‌ను లక్నో వేదికకు తరలించారు.మే 8వ తేదీన భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల కారణంగా ధర్మశాలలో మధ్యలోనే నిలిపివేసిన మ్యాచ్‌ను మే 24న నిర్వహించనున్నారు. జైపూర్ వేదికగా పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయని బీసీసీఐ ఇటీవల ప్రకటించింది.దేశంలో వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున, మ్యాచ్ నిర్వహణకు అనుకూల వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఐపీఎల్ వేదికలను ఎంపిక చేస్తోంది. అందువల్ల ఫైనల్ మ్యాచ్ నిర్వహణకు అహ్మదాబాద్ లోని మోదీ స్టేడియాన్ని వేదికగా ఎంపిక చేసినట్లు సమాచారం. దక్షిణాదిన హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో ఐపీఎల్ ఫైనల్ నిర్వహించే అవకాశం లేదు. నైరుతి రుతుపవనాలు ఒకట్రెండు రోజుల్లో కేరళను తాకనున్నాయి. అనంతరం నాలుగైదు రోజులలో ఆంధ్రప్రదేశ్‌ను తాకనున్నాయి. ఆపై తెలంగాణలో సైతం రుతుపవనాలు వ్యాపించనున్నాయి.

# అహ్మదాబాద్ వేదికగా ఐపీఎల్ ఫైనల్

- ముల్లన్‌పూర్‌లో ప్లేఆఫ్ మ్యాచ్‌లు
- చెన్నైపై రాజస్థాన్ విజయం
- రాణించిన వైభవ్ సూర్యవంశీ



ముంబై, మే 20: ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్ వేదికను కోల్‌కతా నుంచి అహ్మదాబాద్‌కు మారుస్తూ బీసీసీఐ మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. వాతావరణ పరిస్థితుల రిత్యా మ్యాచ్ వేదికలను మారుస్తున్నట్టు బీసీసీఐ తెలిపింది. వాస్తవానికి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్ వేదికగా ఫైనల్ సహా రెండు ప్లేఆఫ్ మ్యాచ్‌లు, హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా ఒక ప్లేఆఫ్ మ్యాచ్ జరగాల్సి ఉంది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో వచ్చే వారంలో పశ్చిమ బెంగాల్ సహా దక్షిణాది ప్రాంతంలో వర్షాలు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో మ్యాచ్‌లకు అంతరాయం ఏర్పడొద్దనే కారణంతోనే ముందస్తుగా వేదికలను మారుస్తున్నట్టు బీసీసీఐ పేర్కొంది. మే 29, మే 30 తేదీల్లో జరగనున్న క్వాలిఫయర్ ఎలిమినేటర్ మ్యాచ్‌లకు ముల్లన్‌పూర్ వేదికగా కానుండగా.. జూన్ 1న జరిగే క్వాలిఫయర్ పాటు జూన్ 3న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌కు అహ్మదాబాద్ వేదిక కానుంది.

## రాజస్థాన్ ఘన విజయం..

మంగళవారం ఢిల్లీ వేదికగా చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 6 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. ఆయుశ్ మాత్రే (43) టాప్ స్కోరర్ కాగా.. డెవాల్డ్ బ్రెవిస్ (42) పర్వాలేదనిపించాడు. రాజస్థాన్ బౌలర్లలో ఆకాశ్ మధ్వాల్, యద్వీర్ సింగ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం రాజస్థాన్ 17.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేసి గెలుపొందింది. వైభవ్ సూర్యవంశీ (57) మరోసారి ఆకట్టుకోగా.. సంజూ శామ్సన్ (41), జైస్వాల్ (36) రాణించారు. చెన్నై బౌలర్లలో అశ్విన్ 2 వికెట్లు తీయగా.. అన్షుల్ కంబోజ్, నూర్ అహ్మద్ చెరో వికెట్ పడగొట్టారు. నేడు జరగనున్న మ్యాచ్‌లో ముంబైతో ఢిల్లీ తలపడనుంది.

# లక్నోను ఎలిమినేట్ చేసిన సన్ రైజర్స్

సన్ రైజర్స్ హైదరాబాద్.. లక్నో సూపర్ జెయింట్స్ కొంపముంచింది. తప్పక గెలవాల్సిన మ్యాచ్ లో బరిలోకి దిగిన లక్నోను అదును చూసి దెబ్బ కొటింది. లక్నోలోని ఏకనా స్టేడియంలో సోమవారం జరిగిన మ్యాచ్ లో అన్ని రంగాల్లో రాణించిన ఆరెంజ్ ఆర్మీ.. 6 వికెట్లతో గెలుపొందింది. దీంతో లక్నో ప్లే ఆఫ్ రేసు నుంచి ఎలిమినేట్ అయింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 205 పరుగులు చేసింది. ఓపెనర్ మిషెల్ మార్ష్ స్టన్నింగ్ ఫిఫ్టీ (39 బంతుల్లో 65, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ఇషాన్ మలింగాకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ లో సన్ రైజర్స్ 18.2 ఓవర్లలో 4 వికెట్లకు 206 పరుగులు చేసి విజయం సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసకర ఫిఫ్టీ (20 బంతుల్లో 59, 4 ఫోర్లు, 6 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో దిగ్వేశ్ రాఠీకి రెండు వికెట్లు దక్కాయి. ఈ మ్యాచ్ లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ కు ఓపెనర్లు మార్ష్, ఐడెన్ మార్క్రమ్ (38 బంతుల్లో 61, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) దూకుడుగా ఆడారు. ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగడంతో పవర్ ప్లేలోనే 69 పరుగులు సాధించారు. ముఖ్యంగా ఓపెనర్లు ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 115 రన్స్ తర్వాత మార్ష్ ఔటైనా, మార్క్రమ్ మాత్రం దూకుడు కొనసాగించాడు. అంతకుముందు 28 బంతుల్లోనే మార్ష్ ఫిఫ్టీ సాధించాడు. ఇక వన్ డౌన్ లో వచ్చిన రిషభ్ పంత్ (7) షరామాములుగానే మరోసారి విఫలమయ్యాడు. ఆ తర్వాత నికోలస్ పూరన్ (26 బంతుల్లో 45, 6 ఫోర్లు, 1 సిక్సర్) జోరు చూపించి, వేగంగా ఆడాడు. ఆ తర్వాత మిడిలార్డర్ విఫలం కావడంతో లక్నో అనుకున్నదానికంటే తక్కువ స్కోరుకే పరిమితమైంది. కరోనా కారణంగా ఈ మ్యాచ్ కు దూరమైన విధ్వంసక ఓపెనర్ ట్రావిస్ హెడ్ స్థానంలో అథర్వ తైడే (13) అంతగా ఆకట్టుకోలేదు. అయితే మరో ఓపెనర్ అభిషేక్ శర్మ ఫ్యాబ్యులస్ ఫిఫ్టీతో జోరు కొనసాగించాడు. అతనికి ఇషాన్ కిషన్ (35) చక్కని సహకారం అందించాడు. వీరిద్దరూ రెండో వికెట్ కు 82 పరుగులను కేవలం 35 బంతుల్లోనే సాధించారు. ఈక్రమంలో కేవలం 18 బంతుల్లోనే అభిషేక్ శర్మ ఫిఫ్టీ సాధించాడు. ఆ తర్వాత తను వెనుదిరిగనప్పటికీ, హెన్రిచ్ క్లాసెన్ (28 బంతుల్లో 47, 4 ఫోర్లు, 1 సిక్సర్), కమిందు మెండిస్ (32 రిటైర్డ్ ఔట్) , కిషన్ సమష్టిగా ఆడి జట్టుకు విజయాన్ని ఖాయం చేశారు. తాజా ఫలితంలో లక్నో ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. దీంతో చెన్నై, రాజస్థాన్, సన్ రైజర్స్, కేకేఆర్ తర్వాత ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించిన ఐదో జట్టుగా లక్నో నిలిచింది. ఇప్పటికే పంజాబ్, ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్ కు చేరుకోగా, మిగతా ఒక బెర్త్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ పోటీపడనున్నాయి.

# తుడురుమ్‌లో అద్భుత నటన

**టాలెట్ ప్రూవ్ చేసుకున్న శోభన**



ఇప్పటి జనరేషన్ కు అంతగా తెలియని ఓ అద్భుతమైన నటి శోభన. పేరుకు మలయాళమ్మాయి అయినప్పటికీ తెలుగులో ఆమెకు కల్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. 80-90స్‌లో వెండి తెరను ఓ ఊపు ఊపేసిందీ ఈ భామ. క్లాసికల్ డ్యానర్రైన శోభన కళ్లతోనే హావా భావాలు పలికించగలదు. 40 ప్లస్, 50 ప్లస్‌లో హీరోయిన్లుగా రాణించాలంటే మాటలు కాదు. శోభన మరోసారి సిల్వర్ స్క్రీన్ పై మెరుపులు మెరిపించడమే కాదు ఆమె నటిస్తే రికార్డులు క్రియేట్ అయ్యేలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తోంది. అప్పుడెప్పుడో 18 ఏళ్ల క్రితం తెలుగు తెరకు దూరమైన శోభన కల్కి 2898ఏడీ మరియంగా మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి పవర్ ఫుల్ ఫెర్మామెన్స్ చూపించింది. 2024లో వచ్చిన కల్కి ఆ ఏడాది హయ్యెస్ట్ సెకండ్ గ్రాసర్ చిత్రంగా నిలిచింది. తెలుగులోనే కాదు మలయాళంలో కూడా సరికొత్త రికార్డులు సృష్టిస్తోన్న తుడరుమ్‌లో కూడా వన్ ఆఫ్ ది పార్ట్ అయ్యింది శోభన. సుమారు 15 ఏళ్ల తర్వాత మోహన్ లాల్‌తో జోడీ కట్టింది. ఏప్రిల్ 25న రిలీజైన ఈ సినిమా 20 రోజుల్లోనే రూ. 200 కోట్లను కొల్లగొట్టి మలయాళంలో అతిపెద్ద బ్లాక్ బస్టర్ చిత్రంగా నిలిచింది. లలితగా లాలట్టన్ భార్యగా చాలా సింప్లీ లుక్కులో కట్టిపడేసింది. ఇలా బ్యాక్ టు- బ్యాక్ హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకుని 55 వయస్సులో ఏజ్ ఈజ్ జస్ట్ ఎ నంబర్ అని ప్రూవ్ చేస్తూ.. తన తరం నటీమణులకు ఇన్స్పిరేషన్ అవుతోంది. ఈ ఏడాదే ఆమెను పద్మ భూషణ్ అవార్డ్ వరించింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609